RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 23 జూలై 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:47







న్యూఢీల్లీ:నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై దిల్లీలో ప్రతిపక్ష పార్టీలు నిరసన చేపట్టాయి. విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ , సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ , తదితరులు నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్ ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు.
ఈ సందర్భంగా నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రతిపక్ష నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ, విద్యార్థులకు మద్దతుగా శాంతియుతంగా నిరసన తెలిపిన ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ , శ్రీమతి ప్రియాంక గాంధీను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరసన ర్యాలీ చేపట్టారు

# పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో ప్రజల గోడు వినేవారే లేరు..పొంగులేటీ



# 7 వేల మెగావాట్ల 'ఎల్ నినో' షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

## ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష



ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన లి7,000 మెగావాట్ల అదనపు భారాన్నిలి తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి లిభట్టి విక్రమార్కలి వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా లి16,500 మెగావాట్లకులి చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందన్నారు. అయినప్పటికీ, విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామన్నారు.

మిగతా 2 లో

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో రాజ్‌భవన్ (లోక్ భవన్)" కార్యక్రమం ఉద్రిక్త వాతావరణంలో సాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. రాజ్‌భవన్ వద్ద పోలీసులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు






పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.
అరెస్టు అనంతరం మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. నీట్ పేపర్ లీక్ కారణంగా దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.
నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రశ్నించినందుకు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష ఎంపీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా కేంద్ర ప్రభుత్వం హరించే ప్రయత్నం చేస్తోందని అన్నారు.
దేశంలో పోలీసు రాజ్యం నడపాలని చూస్తే ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువత అంగీకరించరని ఆయన పేర్కొన్నారు. యువత భవిష్యత్తుతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతోందని, కానీ విద్యార్థుల హక్కుల కోసం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.
కొంతమంది "పైడ్ ఆర్టిస్టులు" ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన ఆయన, దేశ యువత మాత్రం రాహుల్ గాంధీ నాయకత్వానికే మద్దతుగా నిలుస్తోందన్నారు.
రాజ్‌భవన్ వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ బలమూరి వెంకట్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, రోహిన్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.
నీట్ పేపర్ లీక్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

ప్రజాబలం

23 జూలై 2026 గురువారం

# విభజన చట్టం ప్రకారం సీట్లు పెంచాల్సిందే!

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే డీలిమిటేషన్ చట్టం అమల్లోకి వస్తే కేవలం లోక్‌సభ స్థానాలే పెరుగుతాయా లేక రాష్ట్రాల శాసనసభ సీట్లు కూడా పెరుగుతాయా? అనేది ఇప్పుడు తెలుగు రాష్ట్రాల పొలిటికల్ సర్కిళ్లలో అత్యంత ఆసక్తికరమైన ప్రశ్నగా మారింది. డీలిమిటేషన్ అనేది నియోజకవర్గాల పునర్విభజన. జనాభా మార్పులకు అనుగుణంగా అసెంబ్లీ, లోక్‌సభ సీట్ల సంఖ్య, సరిహద్దులను మార్చడం. దీని ద్వారా అన్ని నియోజకవర్గాల్లో జనాభా దాదాపు సమానంగా ఉంటారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ సీట్లు కూడా జనాభా నిష్పత్తి ప్రకారం సర్దుబాటు చేస్తారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలన్నీ.. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఉన్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో విభజన సమయంలోనే సీట్ల పెంపు హామీ ఇచ్చారు. డీలిమిటేషన్ అనగానే చాలామంది కేవలం ఎంపీ సీట్ల పెంపు గురించే చర్చిస్తున్నప్పటికీ, రాజ్యాంగ నిబంధనలు , ప్రతిపాదిత 131వ రాజ్యాంగ సవరణల ప్రక్రియ ప్రకారం పార్లమెంట్ సీట్లతో పాటు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు కూడా ఖచ్చితంగా పెరుగుతాయి. రాజ్యాంగంలో లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ప్రత్యేకమైన అధికరణలు ఉండటమే దీనికి ప్రధాన కారణం. భారత రాజ్యాంగం ప్రకారం లోక్‌సభ స్థానాల విభజన ఆర్టికల్ 81, 82ల ప్రకారం జరిగితే.. రాష్ట్ర శాసనసభ స్థానాల పునర్విభజన ఆర్టికల్ 170 పరిధిలోకి వస్తుంది. డీలిమిటేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, రాజ్యాంగంలోని ఈ రెండింటికీ వేర్వేరుగా లేదా ఒకే రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా సవరణలు చేయాల్సి ఉంటుంది. ఆర్టికల్ 170 పై ఉన్న నిషేధాన్ని తొలగించకుండా కేవలం ఎంపీ సీట్లను పెంచడం సాధ్యపడదు. కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమైతే లోక్‌సభతో పాటు ప్రతీ రాష్ట్ర శాసనసభ స్థానాల సంఖ్యను కూడా దామాషా పద్ధతిలో పెంచడానికి చట్టపరమైన ప్రాతిపదిక సిద్ధమవుతుంది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన చట్టపరమైన కోణం కూడా ఉంది. 2014లో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 26 ప్రకారం.. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 175 అసెంబ్లీ సీట్లను 225కి, తెలంగాణలో ఉన్న 119 సీట్లను 153కి పెంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. అయితే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం 2026 తర్వాత జరిగే తొలి జనాభా లెక్కల వరకూ సీట్ల పెంపుపై ఫ్రీజ్ ఉన్నందున, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని ఆ నిబంధన అమలుకు నోచుకోలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లు ద్వారా ఆర్టికల్ 170 సవరణ జరిగి నియోజకవర్గాల సరిహద్దుల ఫ్రీజ్ తొలగిపోతే.. తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపుకు ఉన్న ఏకైక రాజ్యాంగ అడ్డంకి పూర్తిగా తొలగిపోతుంది. మరి ఏపీ, తెలంగాణల్లో సీట్లు పెరుగుతాయనడానికి ఖచ్చితమైన గ్యారంటీ ఉందా అంటే.. సమాధానం నూటికి నూరు శాతం గ్యారంటీ అనే చెప్పాలి. ఎందుకంటే, కేంద్రం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక డీలిమిటేషన్ నమూనా 50 శాతం స్థానాల పెంపు ప్రాతిపదిక ప్రకారం లేదా ఏపీ విభజన చట్టం సెక్షన్ 26 ప్రకారం చూసినా సీట్ల సంఖ్య పెరగడం ఖాయం. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. డీలిమిటేషన్ అమల్లోకి వస్తే ఏపీలో ప్రస్తుతం ఉన్న 25 లోక్‌సభ స్థానాలు 38కి, తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలు 26కి పెరుగుతాయి. లోక్‌సభ స్థానాలు పెరిగినప్పుడు, దానికి అనుగుణంగా ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాల విస్తరణ జరగడం తప్పనిసరి. ప్రస్తుతం ఒక పార్లమెంట్ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఏపీ అసెంబ్లీ స్థానాల సంఖ్య 175 నుంచి కనీసం 225 లేదా అంతకంటే ఎక్కువకి , తెలంగాణ అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 153 లేదా 160కి పైగా పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కావడం, అది ప్రకటన విడుదల చేయడం ద్వారా మాత్రమే కొత్త నియోజకవర్గాల సరిహద్దులు, ఎస్సీ/ఎస్టీ రిజర్వుడు స్థానాల వర్గీకరణ ఖరారవుతాయి. దీనికోసం ప్రత్యేకంగా రాష్ట్ర అసెంబ్లీలు మళ్లీ తీర్మానాలు చేయాల్సిన అవసరం లేదు. కేంద్ర పార్లమెంట్ ఆమోదించే డీలిమిటేషన్ చట్టమే రాష్ట్ర స్థానాల పెంపునకు నేరుగా వర్తిస్తుంది. ఈ సీట్ల పెంపు ప్రక్రియ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తీవ్రమైన రాజకీయ సంచలనాలకు, సమీకరణలకు దారితీయనుంది. ప్రతి నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నాయకులకు, యువ నాయకులకు కొత్తగా ఎమ్మెల్యేగా పోటీ చేసే సువర్ణావకాశం లభిస్తుంది. అంతేకాకుండా, గ్రేటర్ హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లోనూ, అమరావతి పరిసర ప్రాంతాల్లోనూ జనాభా ప్రాతిపదికన మరిన్ని కొత్త నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఏపీలో 175, తెలంగాణలో 119 అసెంబ్లీ సీట్లతోనే ఎన్నికలు జరుగుతాయి. 2028 చివర్లో తెలంగాణ, 2029లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు పాత నియోజకవర్గాల ప్రాతిపదికనే జరగవచ్చు. ఇది ప్రజలకు కొత్త సమస్యలు తెస్తుంది. జనాభా పెరిగిన ప్రాంతాల్లో ఒక ఎమ్మెల్యేకి ఎక్కువ ఓటర్లు, అసమాన ప్రాతినిధ్యం ఉంటుంది. ఉదాహరణకు హైదరాబాద్, విజయవాడ, విశాఖ పట్టణ ప్రాంతాల్లో జనాభా ఎక్కువ కాబట్టి వారి సమస్యలు సరిగా ప్రతిబింబించకపోవచ్చు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో సీట్లు తగ్గినట్టు అనిపించవచ్చు. డీలిమిటేషన్ పార్లమెంట్‌కే పరిమితం కాదు, అది రాష్ట్రాల శాసనసభలను కూడా సమాంతరంగా పునర్వ్యవస్థీకరిస్తుంది. రాజ్యాంగ సవరణ బిల్లులు చట్ట రూపం దాల్చిన మరుక్షణమే డీలిమిటేషన్ కమిషన్ రంగంలోకి దిగుతుంది. అందువల్ల ఏపీ , తెలంగాణ అసెంబ్లీలలో స్థానాలు పెరగడం అనేది కేవలం ఒక రాజకీయ అంచనా మాత్రమే కాదు, రాజ్యాంగపరంగా, చట్టపరంగా జరగబోయే ఒక అనివార్యమైన పరిణామం!

# 7 వేల మెగావాట్ల ‘ఎల్ నినో’ షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

**రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదు:**

**హనుమకొండ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన 16,500 మెగావాట్ల పీక్ డిమాండ్**

**2 వేల మెగావాట్ల జల విద్యుత్ నిలిచినా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా**

**దేశంలోనే తొలిసారిగా ‘ఎలక్ట్రిసిటీ అంబులెన్స్’,**

**1912 హెల్ప్‌లైన్‌కు కృత్రిమ మేధ (AI)**

**అప్పుల రీస్ట్రక్చరింగ్‌తో డిస్కంలను నంబర్-1గా తీర్చిదిద్దే ప్రణాళికలు**

**ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష**




మొదటి పేజీ తరువాయి

హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (NPDCL) ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. NPDCL పరిధిలోని కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. రాష్ట్రంలో ‘పవర్ కట్’ అనేదే లేదని, వర్షాలు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు, లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయం (Interruption) కలుగుతుందని, దీనిని ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని స్పష్టం చేశారు. ‘ప్రజా బాట’, ‘పొలం బాట’ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అభినందించారు.

గతంలో ఎక్కువ వడ్డీలతో తెచ్చిన పాత రుణాలను ‘రీస్ట్రక్చరింగ్’ చేయడం ద్వారా సంస్థల రుణభారం తగ్గించి, NPDCL, SPDCL డిస్కంలను దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో ఎలక్ట్రిసిటీ ఆంబ్యులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 ఆంబ్యులెన్స్ సేవలు తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర్1912 కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి, ఆటోమేటిక్‌గా క్షణాల్లో సమాచారాన్ని ఆంబ్యులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని... మెసేజ్ ఆధారంగా ఆంబ్యులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు.

విద్యుత్ వ్యవస్థకు మూలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ... విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందించినట్లు పేర్కొన్నారు. మరోవైపు ‘గృహజ్యోతి’ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ డిస్కం కంపెనీలకు చెల్లిస్తోందని తెలిపారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే లిరూ. 14,000 కోట్ల సబ్సిడీ నిధులనులి కూడా ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని వెల్లడించారు.

# పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో ప్రజల గోడు వినేవారే లేరు..పొంగులేటీ



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో ప్రజల గోడు వినేవారే లేరు..

గాంధీభవన్‌లో ప్రతివారం ప్రజలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం..

ఇది ప్రజాపాలన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. బుధవారం హైదారాబాద్ గాంధీభవన్ లో ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన “ప్రజలతో ముఖాముఖి” కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు నుంచి వినతి పత్రాలను స్వీకరించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుకున్నాను.

న్యాయపరమైన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని వారికి భరోసానివ్వడం జరిగింది. సత్వర పరిష్కారం అయ్యే కొన్ని సమస్యలపై అక్కడికక్కడే కలెక్టర్లకు, అధికారులకు దేశాలు జారీ చేయడం జరిగింది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం ఉండేదికాదు. మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదు.

ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలమేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా ప్రభుత్వం నేరుగా వారి వద్దకు చేరుకోవాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్న “ప్రజలతో మంత్రుల ముఖాముఖి” కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది.

ఈరోజు నిర్వహించిన ముఖాముఖిలో చాలా వరకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి.

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎక్కడైతే పేదలు నివాసం ఉంటున్నారో, అప్రాంతానికి సమీపంలోనే ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్న ఆలోచనతో నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని పైలట్ ప్రాజెక్ట్‌గా 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగింది.

ఇప్పుడు నిర్మించబోయే ఆ ఇండ్ల స్థలాల విలువ సుమారు రూ. 40 లక్షల నుంచి కోటి రూపాయిల వరకు ఉంటుంది. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఇప్పుడు మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా మరోసారి దరఖాస్తు చేసుకోవాలి. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనం కలిగిన పాలన అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

# విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది..పొంగులేటీ




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో ఇబ్బందులు ఎదుర్కొన్న లక్షలాది మంది విద్యార్థులకు మద్దతుగా శాంతి యుతంగా నిరసన తెలిపితే రాహుల్ గాందీని , శ్రీమతి ప్రియాంక గాంధీ ని , కాంగ్రెస్ ఎంపీలను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం.

అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా దేశ యువతకు క్షమాపణలు చెప్పి, నీట్ పేపర్ లీక్‌తో 21 మంది విద్యార్థుల మరణాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని, విద్యార్థులపై నిరంకుశ లాఠీచార్జ్ కు కారణమైన హోంమంత్రి అమిత్ షా ని కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలి.

# గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారితో ఖమ్మం అభివృద్ధి.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఆగస్టు 1 నుంచి ఖమ్మం నగర ట్రాఫిక్‌కు భారీ ఉపశమనం**
**దంసలాపురం, కల్లూరు, సత్తుపల్లి వద్ద ప్రజల కోసం ప్రత్యేక ఎగ్జిట్లు ఏర్పాటు**
**రహదారి కోసం భూములు ఇచ్చిన రైతులకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు**
**దంసలాపురం గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ఆర్‌ఓబీ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 22 ప్రజాబలం:**గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పూర్తయితే ఖమ్మం జిల్లా అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, ఆగస్టు 1 నుంచి ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి దంసలాపురం వద్ద గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి అసలు ప్రణాళికలో దంసలాపురం వద్ద ఎగ్జిట్ లేకపోయినా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దంసలాపురం, కల్లూరు, సత్తుపల్లి వద్ద ప్రత్యేక ఎగ్జిట్లు తీసుకొచ్చామని తెలిపారు. దంసలాపురం ఎగ్జిట్ రైల్వే వంతెన ఆధారంగా నిర్మించబడిందన్నారు.

ఆగస్టు 1వ తేదీ నుంచి ఈ రహదారిపై వాహనాల రాకపోకలు ప్రారంభమైతే ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రధాన పట్టణాల్లో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి వైపు వెళ్లే దాదాపు 90 శాతం వాహనాలు ఈ జాతీయ రహదారినే వినియోగిస్తాయని తెలిపారు. ప్రజలకు ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి భవిష్యత్తులో పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధి అవకాశా లకు పెద్ద ఎత్తున దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ రహదారి ద్వారా రాజమండ్రికి కేవలం రెండు గంటల్లో చేరుకోవచ్చని తెలిపారు. యాక్సెస్ కంట్రోల్డ్ హైవే కావడంతో జంతువులు, ఆటోలు, అనధికార క్రాసింగ్‌లు వంటి అంతరాయాలు లేకుండా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందన్నారు.

అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ప్రతిపాదన ఉందని తెలిపారు. మణుగూరు నుంచి ఏటూరునాగారం మీదుగా నాగపూర్ వెళ్లే జాతీయ రహదారి కూడా రానుందని చెప్పారు. కరీంనగర్-- వరంగల్ నుంచి అమరావతికి వెళ్లే రహదారి పనులు కొనసాగుతున్నాయని, భూసేకరణ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే ఆలస్యం జరుగుతోందన్నారు.

ఖమ్మం--అశ్వారావుపేట రహదారిని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)కి అప్పగించామని, నాలుగు లైన్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని, వెంటనే డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని అధికారులను ఆదేశించారు.

ఖమ్మం ప్రవేశం నుంచి అశ్వారావుపేట వరకు ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం మార్కింగ్ పూర్తి చేసి రహదారి పక్కన ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. తాను మంత్రి అయినప్పుడు ఖమ్మం జిల్లాలో ఒక్క సెంటీమీటర్ జాతీయ రహదారి కూడా లేదని, ప్రస్తుతం అన్ని దిశల్లో జాతీయ రహదారులు అభివృద్ధి చెందడం జిల్లాకు గర్వకారణమని అన్నారు.

సమన్వయంతో అమరావతి రహదారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి జిల్లా పరిధిలో పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కామాంచికల్ మీదుగా ఇల్లెందు క్రాస్ రోడ్డును పొన్నెకల్ నుంచి అమరావతి రహదారికి రూ.120 కోట్లతో అనుసంధానం చేస్తున్నామని, ఆ రహదారి పూర్తయితే ఇల్లెందు, వైరా ప్రాంతాల ప్రజలు ఖమ్మం నగరంలోకి రాకుండానే తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

జాతీయ రహదారుల అనుసంధానంతో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్ తరహా వ్యవస్థ ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నించినా నిధుల కొరతతో సాధ్యం కాలేదని, ఇప్పుడు జాతీయ రహదారుల ద్వారానే ఆ లక్ష్యం నెరవేరిందన్నారు. ఈ జాతీయ రహదారి ప్రారంభంతో ఖమ్మం నగరం ట్రాఫిక్ రహితంగా మారుతుందని తెలిపారు.

జాతీయ రహదారి నిర్మాణం కోసం తమ విలువైన భూములను అందించిన రైతులకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సహకారం వల్లే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు వేగంగా పూర్తి దశకు చేరుకుందని, జిల్లా అభివృద్ధిలో రైతుల సహకారం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. అవసరమైన చోట రోడ్ల విస్తరణ చేపట్టి ఫుట్‌పాత్‌లు నిర్మించాలని, ఫుట్‌పాత్‌లపై ఎలాంటి ఆక్రమణలు అనుమతించవద్దన్నారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న వీధి వ్యాపారులకు పునరావాసం కల్పించిన తర్వాత మాత్రమే తొలగించాలని సూచించారు.

విద్యుత్ స్తంభాలను తొలగించిన అనంతరం రోడ్ల విస్తరణ చేపట్టాలని, నగరంలో ప్రణాళికాబద్ధంగా పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. ఖమ్మం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

గోదావరి జలాలను మున్నేరుకు తీసుకురావడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ వద్ద షట్టర్లు మూసి బ్యాక్ వాటర్‌ను మంచుకొండ లెఫ్ట్ కాలువ ద్వారా మళ్లించడం వల్ల మున్నేరులో నీటి ప్రవాహం కొనసాగుతుందని, భవిష్యత్తులో ఖమ్మం నగరానికి తాగునీటి సమస్య ఉండదన్నారు.

ప్రస్తుతం పాలేరు ప్రాజెక్టులో కేవలం 90 రోజుల త్రాగునీటి నిల్వ మాత్రమే ఉందని, నిపుణులు రానున్న నాలుగేళ్లు కరువు పరిస్థితులు కొనసాగే అవకాశముందని చెబుతున్న నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు.



జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పనులను వేగంగా పూర్తి చేస్తున్నందుకు మంత్రి అభినందనలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఒక మంచి రహదారి ఏ గ్రామానికైనా, పట్టణానికైనా వంద రెట్లు అభివృద్ధిని తీసుకువస్తుందని అన్నారు. కొత్త రహదారులతో పాటు కొత్త అవకాశాలు, కొత్త సవాళ్లు కూడా వస్తాయని, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

రైతులకు సౌకర్యవంతమైన రాకపోకల కోసం అవసరమైన చోట అండర్‌పాస్‌లను త్వరితగతిన ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతీయ రహదారిపై వేగ పరిమితులను ఖచ్చితంగా అమలు చేస్తామని, ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి అందుబాటులోకి రావడంతో ఖమ్మం నగర ట్రాఫిక్ గణనీయంగా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంటాం... టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డిలో మంగళవారం రాత్రి జగ్గారెడ్డి ముంబై- హైదరాబాద్ నేషనల్ హైవే దిగ్బందించారు, బుధవారం నాడు సంగారెడ్డి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు,గురువారం నాడు కూడా 1000 మంది కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలతో కలిసి నల్ల టీషర్ట్స్ ధరించి అయిదు కిలోమీటర్లు ర్యాలీ చేస్తాం అని రాహుల్ గాంధీ ఆందోళన చేసినన్ని రోజులు సంగారెడ్డిలో ఆందోళనలు జరుగుతూనే ఉంటాయి అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు,జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై విచక్షణారహితంగా లాటిఛార్జ్ చేయడం, ఢిల్లీలో ప్రధానమంత్రి ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడానికి నిరసనగా సంగారెడ్డి పట్టణంలో బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన రాంనగర్ రామ మందిరం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం గంజు మైదానం వద్ద మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామ్ నగర్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఐబీ చౌరస్తా, బైపాస్ రోడ్, బసవేశ్వర చౌక్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కలెక్టరేట్, న్యూ బస్టాండ్ మీదుగా తిరిగి రామ్ మందిర్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు. జగ్గారెడ్డి తన భార్య నిర్మలను బైక్ మీద కూర్చోబెట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి విలేకరులతో మాట్లాడారు.

జగ్గారెడ్డి కామెంట్స్

మూడు రోజులుగా విద్యార్థులు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్నారు,దేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది.మూడో సారి మోదీ ప్రధాని అయినా యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు,నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి,పేపర్ లీకేజీల ఘటనను నిరసిస్తూ వేలాది మంది విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు,ఢిల్లీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయి,ఆందోళన చేస్తున్న విద్యార్థులను దారుణంగా రక్తం వచ్చేలా కొట్టారు,ఈ ఘటనని నిరసిస్తూ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ ఇంటిని ముట్టడిస్తే అరెస్ట్ చేశారు,విద్యార్థులకు ప్రధాని క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు,రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు విద్యార్థులకు మద్దతుగా ప్రతి రోజు నిరసన కార్యక్రమాలు చేస్తాం అని ధ్వజమెత్తారు.

# విశాఖలో రియల్ షాక్

విశాఖపట్నం, జూలై 22 ఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్ట్ ఒక గేమ్ ఛేంజర్‌గా మారిన మాట వాస్తవమే. అయితే, దీనిని ఆసరాగా చేసుకుని విశాఖ నగర శివారైన ఆనందపురం జంక్షన్ నుండి పద్మనాభం, భోగాపురం వెళ్లే కారిడార్‌లో భూముల ధరలు ఇప్పుడు ఊగిసలాడుతున్నాయి. విమానాశ్రయ పనులు శరవేగంగా సాగుతుండటంతో ఇన్వెస్టర్లు ఇటువైపు మొగ్గు చూపుతారనే అంచనాలతో రేట్లు విపరీతంగా పెంచేసారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి పరిశీలిస్తే.. ఆ రేట్లకు, ఇక్కడి వాస్తవ మార్కెట్ డిమాండ్‌కు అస్సలు పొంతన లేకపోవడంతో ధరల్లో భారీ హెచ్చుతగ్గులు కనిపిస్తూ, కొనుగోలుదారులను అయోమయంలో పడేస్తున్నాయి.ఈ ప్రాంతంలో ధరలు స్థిరంగా ఉండకపోవడానికి ప్రధాన కారణం కొందరు బ్రోకర్లు, స్థానిక డెవలపర్లు సృష్టించిన ఊహాజనిత మార్కెట్ మాత్రమే. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చేస్తోంది కాబట్టి రాత్రికి రాత్రే ఇక్కడ భూముల విలువ కోట్లకు చేరుతుందనే కలరింగ్ ఇచ్చి, ల్యాండ్ రేట్లను అమాంతం ఆకాశానికి చేర్చారు. ఎకరం లేదా గజం ధరను వాస్తవ విలువ కంటే మూడు, నాలుగు రెట్లు పెంచి బోర్డులు పెట్టారు. అయితే, ఈ విపరీతమైన హైప్ కారణంగా సామాన్య, మధ్యతరగతి కొనుగోలుదారులు ఈ జోన్ వైపు రావడమే మానేశారు.దీని ఫలితంగా.. ఆనందపురం, పద్మనాభం లోపలి పరిసరాల్లో వెలిసిన కొన్ని వెంచర్లు ఇప్పుడు కస్టమర్లు లేక వెలవెలబోతున్నాయి. ప్రారంభంలో భారీ ఆర్భాటంతో, ఆకర్షణీయమైన బ్రోచర్లతో ప్లాట్ల అమ్మకాలు జరిపినప్పటికీ.. ఇప్పుడు అక్కడ కొనే నాథుడే కరువయ్యాడు. మున్సిపల్ అనుమతులు లేకుండా, కేవలం పంచాయతీ లేఅవుట్లతో వేసిన వెంచర్లలో పెట్టుబడి పెడితే భవిష్యత్తులో చిక్కులు వస్తాయని ఇన్వెస్టర్లు గ్రహించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఆర్టిఫిషియల్ హైప్‌తో పెరిగిన రేట్లు కాస్తా.. ఇప్పుడు డిమాండ్ లేక ఒక్కసారిగా కిందికి పడిపోతున్నాయి.అందుకే ఈ కారిడార్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారు తీవ్ర అప్రమత్తతతో వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆనందపురం-పద్మనాభం బెల్ట్‌లో భవిష్యత్తు ఉన్నప్పటికీ.. కేవలం ఎయిర్‌పోర్ట్ సెంటిమెంట్‌ను నమ్మి అడ్డగోలు ధరలకు అన్-అప్రూవ్డ్ ప్లాట్లు కొని ఇరుక్కోవద్దని సూచిస్తున్నారు

# ఢిల్లీ నేతల అపాయింట్ మెంట్ కోరిన జగన్

విజయవాడ, జూలై 22 మద్యం కుంభకోణం ఏపీలో ప్రకంపనలు సృష్టించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో భారీ కుంభకోణం జరిగింది. అయితే దీనిపై ఏర్పాటైన సిట్ విచారణ తుది దశకు వచ్చింది. అంతిమ లబ్ధిదారుడు ఎవరు అనే దానిపై ఒక క్లారిటీ వచ్చింది. ప్రధానంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని విచారించేందుకు ఈడి రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో నోటీసులు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. అదే జరిగితే ఈ కేసు తుది దశకు వచ్చినట్టే. జగన్మోహన్ రెడ్డి భయం కూడా అదే. అందుకే ఇప్పుడు ఆయన కేంద్ర పెద్దలను ఆశ్రయించినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో దాదాపు 3800 కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది అధికారికంగా మాత్రమే. అనధికారికంగా అంతకుమించి అన్నట్టు పరిస్థితి ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఎలాంటి ఆర్థిక వ్యవహారాలు అయినా డిజిటల్ లావాదేవీల రూపంలో జరుగుతున్నాయి. అటువంటిది వైసిపి హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు జరగలేదు. దీని వెనుక భారీగా మతలబు ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఈడి రంగప్రవేశం చేసింది. అయితే ఇప్పుడు అదే ఈడి ఏకంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి విచారణకు పిలిచేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే జగన్మోహన్ రెడ్డికి చిక్కులు తప్పేలా లేవుప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి కేంద్ర పెద్దలను ఆశ్రయించినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అమిత్ షా అపాయింట్మెంట్ కోరినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో ఎప్పుడైతే ఈడి ప్రవేశం ముందు అప్పటినుంచి జగన్ లో ఒక రకమైన భయం ఏర్పడింది. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణకు ఆదేశించింది. అయితే అది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండడంతో.. కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగం అని ప్రచారం సాగింది. కానీ ఇందులో కీలకమైన ఆర్థిక ఆధారాలు, రుజువులు దొరకడంతో ఈడి ఎంట్రీ ఇచ్చింది. అప్పటినుంచి జగన్మోహన్ రెడ్డిలో భయం ప్రారంభమైనట్లు తెలుస్తోంది.. అందుకే కేంద్ర పెద్దలను ఆశ్రయించినట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# తమ్మినేనికి బిగుస్తున్న ఉచ్చు



శ్రీకాకుళం, జూలై 22 శాసనసభాపతిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి, చట్టాలను కాపాడాల్సిన స్థానంలో కూర్చుని నీతులు చెప్పిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం అక్రమాల జాతకం ఇప్పుడు ఒక్కొక్కటిగా బట్టబయలవుతోంది. ఒకప్పుడు ఆముదాలవలస రాజకీయాన్ని ఏలిన తమ్మినేని, ఆయన కుటుంబం చేసిన అడ్డగోలు భూకబ్జాలు, దొంగ రిజిస్ట్రేషన్ల దందాలు ఇప్పుడు వెలుగులోకి వస్తుండటంతో తీవ్ర కలకలం రేగుతోంది. భూకబ్జా, ఫోర్జరీ కేసులో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే ఆలస్యం.. ఆయన తన భార్య, కుమారుడితో సహా రాత్రికి రాత్రే పరారవ్వడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.బ్రతికున్న వ్యక్తులను చనిపోయినట్లు చూపిస్తూ, వారి వారసులమంటూ ఫోర్జరీ పత్రాలు సృష్టించి భూములను కాజేసిన ఒక నకిలీ దస్తావేజుల స్కామ్ వెలుగులోకి వచ్చింది. అసలైన యజమానులు బ్రతికే ఉన్నప్పటికీ, నకిలీ డెత్ సర్టిఫికెట్లు, మ్యుటేషన్ కాగితాలు సృష్టించి అడ్డగోలుగా తమ పేరున దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారనే బలమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంలో పోలీసుల విచారణ జరిపి తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ , తమ్మినేని సీతారాం , ఆయన భార్య తమ్మినేని వాణి లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.అధికారంలో ఉన్న సమయంలో స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకుని తమ్మినేని కుటుంబం ఆముదాలవలస నియోజకవర్గంతో పాటు శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లో వేల గజాల ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను, ప్రభుత్వ భూములను భయభ్రాంతులకు గురిచేసి కాజేశారన్న విమర్శలు మూటగట్టుకున్నారు. బాధిత భూయజమానులు గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా, నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆయనకున్న రాజకీయ ప్రాబల్యం వల్ల పోలీసులు, రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేయడానికి కూడా జంకారు. ఇప్పుడు ప్రభుత్వం మారడం, బాధిత కుటుంబాలు ఆధారాలతో పోలీసులను ఆశ్రయించడంతో తమ్మినేని పాపాల పుట్ట పగిలింది.శాసనసభలో సభాపతిగా విలువలు, నైతికతల గురించి గొప్పగా ఉపన్యాసాలు ఇచ్చిన తమ్మినేని.. తీరా చూస్తే ప్రైవేటు వ్యక్తుల కష్టార్జితమైన ఆస్తులపై కన్నేసి అక్రమాలకు పాల్పడటంపై ఆముదాలవలస ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఒకప్పుడు అధికారం చూపి బెదిరించిన నేతలు, నేడు కేసు నమోదవ్వగానే చట్టం నుంచి తప్పించుకోవడానికి పరారవ్వడంపై స్థానికులు మండిపడుతుండగా, తవ్వే కొద్దీ తమ్మినేని కబ్జాల లెక్కలు మరిన్ని బయటకు రానున్నట్లు తెలుస్తోంది

మిస్సింగ్....

శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మరియు ఆయన కుటుంబ సభ్యులు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. అరెస్ట్ భయంతోనే వారు పరారయ్యారని, ప్రస్తుతం వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని తెలుస్తోంది. చాపురం వద్ద జరిగిన ఈ ల్యాండ్ స్కామ్ వ్యవహారంలో శ్రీకాకుళం రూరల్ పోలీసులు మొత్తం 13 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ కేసులో తమ్మినేని కుటుంబ సభ్యులను కీలక నిందితులుగా చేర్చారు. ఇందులో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను ఏ-6 గా, ఆయన భార్య తమ్మినేని వాణిని ఏ-7గా, మరియు వారి కుమారుడు తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్‌ను ఏ-5గా పోలీసులు నిందితుల జాబితాలో చేర్చారు. పోలీసుల దర్యాప్తు వివరాల ప్రకారం.. చాపురం సత్యసాయి నగర్ లేఅవుట్ పరిధిలో దాదాపు రూ. 4 కోట్ల విలువైన 900 గజాల స్థలంపై ఈ వివాదం నెలకొంది. అసలు భూ యజమాని బతికి ఉండగానే, ఆయన చనిపోయినట్లు నకిలీ మరణ ధృవీకరణ పత్రం సృష్టించారు.అంతేకాకుండా, ఒడిశాకు చెందిన ఒక మహిళను ఆ యజమాని కుమార్తెగా చూపిస్తూ తప్పుడు వారసత్వ పత్రాల ద్వారా ఈ స్థలాన్ని తమ్మినేని కుమారుడి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆధారాలు లభించాయి. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన శ్రీకాకుళం పోలీసులు ఈ కుట్రకు సహకరించిన మధ్యవర్తులు, డాక్యుమెంట్ రైటర్లు సహా ఇప్పటికే 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న తమ్మినేని సీతారాం, ఆయన భార్య, కుమారుడు ప్రస్తుతం పరారీలో ఉండటంతో వారిని పట్టుకునేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు సమాచారం

గ్రీవెన్స్ లో వృద్ధ దంపతుల ఫిర్యాదు..

కొద్దిరోజుల కిందట ఓ వృద్ధ దంపతులు తమ్మినేని కుటుంబ సభ్యులపై ఏకంగా కలెక్టరేట్ గ్రీవెన్స్ లోనే ఫిర్యాదు చేశారు. ఆముదాలవలస టీఎస్ఆర్ కళాశాలకు సమీపంలో ఓ వృద్ధ దంపతులకు 8 సెంట్లు స్థలం ఉంది. అయితే ఆ స్థలాన్ని తమ్మినేని కుటుంబం ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేసిందంటూ ఆ వృద్ధ దంపతులు సీఎంవో తో పాటు ఎస్పీ నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీంతో డిఆర్ఓ విశ్వేశ్వరరావు, ఆముదాలవలస తహసిల్దార్, సర్వే అధికారులు వెళ్లి స్థలాన్ని బాధితులకు అప్పగించారు. అయితే ఇది జరిగి వారం రోజుల వ్యవధి కూడా కాలేదు.. శ్రీకాకుళం లో నాలుగు కోట్ల విలువైన భూమిని అక్రమ మార్గంలో స్వాధీనం చేసుకోవడం వెలుగులోకి వచ్చింది.మరోవైపు టెక్కలి మండలం చింతామణి గ్రామంలో ఏకంగా 23 ఎకరాల భూమిని తన కుమారుడి పేరుతో బలవంతంగా రాయించుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. తమ్మినేని సీతారాం స్పీకర్ గా ఉన్న సమయంలోనే చింతామణి గ్రామంలోని 324 సర్వే నెంబర్ లో భూమిపై ఆయన కన్ను పడినట్లు తెలుస్తోంది. గ్రామస్తులను భయపెట్టి మరి బలవంతంగా రాయించుకున్నారని శ్రీకాకుళం రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో ఆముదాలవలసకు చెందిన ఓ వ్యక్తి తమ్మినేని కుటుంబంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. అయితే ఆయన మరణించిన తర్వాత వారసుల మధ్య గొడవలు జరిగాయి. అయితే వారి ఇల్లును తమ్మినేని సీతారాం భార్య వాణి బలవంతంగా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆముదాలవలసకు చెందిన ఓ పోలీస్ కానిస్టేబుల్ అనారోగ్యంతో చనిపోయారు. అయితే తమకు కొంత మొత్తం అప్పుగా ఉన్నారని చెప్పి.. ఆయన కుటుంబాన్ని బెదిరించి ఒక ఇల్లును బలవంతంగా లాక్కున్నారని ఆరోపణ కూడా ఇప్పుడు వినిపిస్తోంది. ఇప్పుడు బాధితులు ఒక్కొక్కరు ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తుండడంతో తమ్మినేని ఫ్యామిలీ చుట్టూ ఉచ్చు బిగిస్తోంది.

## పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు.

## పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 22 ప్రజాబలం:నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో వైరా ఏసిపి సారంగపాణి, ట్రాఫిక్ ఎస్సై మౌలానా, ఎస్సై అమీర్ ఖాన్, తో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. ఉత్తమ సేవ పతకం (03) సేవ పతకం (07) ఉత్కృష్ట పతకాలు (03) సాధించారు. ఈ నేపథ్యంలో బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 13 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీ ఆకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.

## తాడికొండలో గ్రామసభలో పాల్గొన్న మంత్రి నారాయణ

అమరావతి తాడికొండలో జరిగిన గ్రామసభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ గ్రామసభకు ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, ఆఖఅఊఆం అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ, తాడికొండ, కంతేరు, మోతడక గ్రామాల రైతులు హాజరయ్యారు. రైల్వే లైన్, రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్, కొండవీటి వాగు అభివృద్ధికి అవసరమైన భూములపై గ్రామసభ నిర్వహించారు. 'ఆయా ప్రాజెక్టులకు అవసరమైన భూములను భూ సమీకరణ చేయాలా లేదా 'సేకరణ చేయాలా?' అనే దానిపై రైతుల అభిప్రాయాల సేకరణ జరిగింది. భూ సమీకరణ కింద గ్రామసభలోనే అధికారులకు కొంతమంది రైతులు తమ భూములను అప్పగించారు.

# ఏపీ వ్యాప్తంగా కామన్ జోనింగ్ నిబంధనలు

విజయవాడ, జూలై 22 ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భూ వినియోగం, పట్టణాభివృద్ధిని క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే రకమైన, నిబంధనల ఆధారిత ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెడుతూ కామన్ జోనింగ్ నిబంధనలు 2026ను నోటిఫై చేసింది. గతంలో 2025 అక్టోబర్ 22న మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో నంబర్ 216 స్థానంలో ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి.ఏపీ ప్రభుత్వంఅమరావతి మినహాఈ కొత్త రూల్స్ రాష్ట్ర రాజధాని ప్రాంతం మినహా, మిగిలిన అన్ని ప్రాంతాల్లోని మాస్టర్ ప్లాన్లు, జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్లు, జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీమ్‌లకు వర్తిస్తాయి. గతంలో ఉన్న అనేక రకాల జోనింగ్ విధానాలను రద్దు చేస్తూ, కొత్త ఫ్రేమ్‌వర్క్‌లో భూ వినియోగాన్ని 9 ప్రామాణిక కేటగిరీలుగా సరళీకరించారు. అవి : రెసిడెన్షియల్ (నివాస ప్రాంతాలు), కమర్షియల్ (వాణిజ్య ప్రాంతాలు), పబ్లిక్ ఓ సెమీ-పబ్లిక్ (ప్రజా, ప్రభుత్వ అవసరాలు), రిక్రియేషనల్ (వినోద ప్రదేశాలు, ఇండస్ట్రియల్ (పరిశ్రమలు), ట్రాన్స్‌పోర్టేషన్ (రవాణా రంగానికి సంబంధించినవి), మిక్స్‌డ్ యూజ్ (బహుళ ప్రయోజన జోన్లు), అగ్రికల్చరల్ (వ్యవసాయ మండలాలు), డెవలప్‌మెంట్-రెస్ట్రిక్టెడ్ జోన్లు (అభివృద్ధి నిషిద్ధ ప్రాంతాలు) ఉన్నాయి.డెవలప్‌మెంట్-రెస్ట్రిక్టెడ్' కేటగిరీ కిందకు చారిత్రక కట్టడాలు(హెరిటేజ్), రక్షణ రంగానికి చెందిన రక్షిత ప్రాంతాలు, అడవులు, కొండలు, జలవనరులు, పర్యావరణ సున్నిత ప్రాంతాలు, తీరప్రాంత నియంత్రణ జోన్లు వస్తాయి.ప్రత్యేకంగా లిస్ట్‌ఈ కొత్త నిబంధనలలో ప్రభుత్వం 'జోన్ల వారీగా నెగెటివ్-లిస్ట్' విధానాన్ని తీసుకొచ్చింది. అంటే, ఒక నిర్దిష్ట జోన్‌లో ఏయే పనులను/వ్యాపారాలను చేయకూడదో (నిషేధించారో) ఆ జాబితాను మాత్రమే ఇస్తారు. ఆ జాబితాలో లేని, పర్యావరణానికి, నిబంధనలకు అనుకూలంగా ఉండే ఇతర పనులను అక్కడ చేపట్టవచ్చు. అయితే ప్రతి అభివృద్ధి పని కూడా కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్, లేఅవుట్ రూల్స్, పర్యావరణ నిబంధనలు, రోడ్డు వెడల్పు, పార్కింగ్ ప్రమాణాలు, సేఫ్టీ డిస్టెన్స్ నిబంధనలకు లోబడి ఉండాలికాలుష్యం కలిగించే పరిశ్రమలు, ప్రమాదకరమైన స్టోరేజ్ గోడౌన్లు, స్లాటర్ హౌస్‌లు, పెద్ద లాజిస్టిక్ కేంద్రాలు, మైనింగ్ మరియు వృద్ధుల పారేసే పనులను రెసిడెన్షియల్ ఏరియాల్లో పూర్తిగా నిషేధించారు. పార్కులు, అడవులు, కొండలు, జలవనరులు, హెరిటేజ్ ప్రాంతాలలో ప్రకృతికి విఘాతం కలిగించే ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఉండదు.కనీసం 300 చదరపు మీటర్ల స్థలం ఉండి, 60 అడుగులు లేదా అంతకంటే ఎక్కువ వెడల్పు ఉన్న రోడ్డు పక్కన ఉండే ప్లాట్లలో, నిర్ణీత ఇంపాక్ట్ ఫీజు మరియు ల్యాండ్-యూజ్ ఛార్జీలు చెల్లించి నిర్దేశిత నాన్-రెసిడెన్షియల్ పనులు చేసుకోవచ్చు. (ఈ వెసులుబాటు పార్కులు, రక్షిత జోన్లకు వర్తించదు).పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనలకు లోబడి, తగిన బఫర్ జోన్లు పాటిస్తూ వైట్, గ్రీన్ కేటగిరీ పరిశ్రమలను వ్యవసాయ జోన్లలో ఏర్పాటు చేసుకోవచ్చు. అగ్రికల్చర్ ల్యాండ్‌లో ఫార్మ్‌హౌస్ కట్టుకోవాలంటే కనీసం 0.50 ఎకరం స్థలం ఉండాలి. మొత్తం స్థలంలో నిర్మాణ విస్తీర్ణం 10 శాతానికి మించకూడదు. భవనం గరిష్ఠంగా ఉ+1 అంతస్తులు, 11 మీటర్ల ఎత్తులోపు మాత్రమే ఉండాలి. రోడ్డు వెడల్పులు, పార్కింగ్, సెట్‌బ్యాక్‌లు, నదులు, కాలువలు, చెరువుల చుట్టూ ఉండే బఫర్ జోన్ల నిబంధనలు యథావిధిగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్, 2017 మరియు తదుపరి సవరణల ప్రకారమే అమలు అవుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# పోటీకి రెడీ అవుతున్న తోట

గుంటూరు, జూలై 22, మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ తిరిగి యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆయన ఏ పార్టీలో చేరతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తోట చంద్రఖేశఖర్ బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు ఆ పార్టీలో దాదాపుగా లేరనే చెప్పాలి. తాజాగా తోట చంద్రశేఖర్ రెండు పార్టీల వైపు చూస్తున్నట్లు తెలిసింది. బీజేపీలో చేరడం, లేదా వైసీపీలో చేరడంపైనే ఆయన ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. జనసేనలో చేరే అవకాశం లేకపోవడంతో ఇక ఈ రెండు పార్టీల్లో ఏదో ఒక దానిలో చేరి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. అయితే రెండు పార్టీల నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేద చిరంజీవితో సమావేశం తర్వాత... కొంత కాలం క్రితం మెగాస్టార్ చిరంజీవితో తోట చంద్రశేఖర్ సమాశమయ్యారు. తోట చంద్రశేఖర్ జనసేనలో చేరబోతున్నారన్న ప్రచారం గత కొంత కాలంగా జరుగుతుంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలో ఆయన బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి జనసేనలో చేరతారని జోరుగా ఊహాగానాలు వచ్చాయి. అందుకే చిరంజీవిని కలిశారని అనుకున్నారు. కానీ జనసేన నుంచి ఆయనకు సానుకూల స్పందన రాలేదని తెలిసింది. ఆయన సొంత మీడియాలో కూడా జనసేనకు వ్యతిరేకంగా వార్తలు వస్తున్న నేపథ్యంలో వైసీపీ లేదా బీజేపీలో చేరతారని తాజాగా ఆయన అనుచరులు చెబుతున్నారు.... తోట చంద్రశేఖర్ కాపు సామాజికవర్గం కావడంతో వైసీపీ కూడా ఆయన చేరిక పట్ల కొంత సానుకూలతగా ఉన్నట్లు తెలిసింది. గుంటూరు జిల్లాలోనే ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని తోట చంద్రశేఖర్ భావిస్తున్నారు. ఆ హామీ పార్టీ నాయకత్వం నుంచి లభిస్తే త్వరలోనే ఆయన చేరిక ఉంటుందని అంటున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బలమైన నేత అవసరం తోట చంద్రశేఖర్ సామాజికవర్గం పరంగా, ఆర్థికంగా బలమైన నేత కావడంతో ఆయన చేరికకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే తోట చంద్రశేఖర్ చేరిక ప్రకటన వస్తుందని, తద్వారా వైసీపీకి కూడా కాపు సామాజికవర్గం నుంచి మరికొంత బలం చేకూరుతుందని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే జగన్ దీనిపై ఫైనల్ డెసిషన్ తీసుకోవాల్సి ఉంది.

# మద్యం మత్తులోతల్లితో గొడవ తల్లి చేతిలో దారుణ హత్య



అవనిగడ్డలో మంగళవారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. చల్లపల్లి పడమర వీధిలో మద్యం మత్తులో ఉన్న కొడుకు మోతుకూరి దుర్గాప్రసాద్ (35) తన తల్లి నాగమణిపై దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో తల్లి నాగమణి ఎదురు తిరిగి కొడుకుని కొట్టడంతో అతను మృతి చెందాడు. అనంతరం తల్లి నాగమణి పరారైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## హస్తినలో ధూంధాంగా ముగిసిన లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దేశ రాజధానిలో ప్రతీకగా నిలిచిన వేడుకలు



దేశ రాజధాని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిశాయి.

చివరి రోజు ఉదయం అమ్మవారికి బంగారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించగా, పోతురాజు విన్యాసాలు, సంప్రదాయ ఆచారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రామసహాయం. రఘురాం రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు దేశ రాజధానిలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గత పన్నెండేళ్లుగా ఘనంగా కొనసాగిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు.



సాయంత్రం తెలంగాణ భవన్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 150 మంది తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులు డప్పు వాద్యాలు, పోతురాజు విన్యాసాలు, ఒగ్గుడోలు, జానపద నృత్యాలు తదితర కళారూపాలను ప్రదర్శిస్తూ తెలంగాణ కళా వైభవాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో పాల్గొనడంతో తెలంగాణ భవన్ ప్రాంగణం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో కళకళలాడింది.

మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ మహోత్సవాల్లో ఫోటో ప్రదర్శన, మహంకాళి అమ్మవారి శోభాయాత్ర, బోనాల సమర్పణ, పోతురాజు విన్యాసాలు, జానపద కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేలాది మంది భక్తులను, తెలుగు ప్రజలను ఆకట్టుకున్నాయి. దేశ రాజధానిలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పిన ఈ ఉత్సవాలు విజయవంతంగా ముగియడం పట్ల ఉత్సవ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఛైర్మన్ బి. మారుతి యాదవ్ మాట్లాడుతూ, ఉత్సవాల విజయవంతానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా. శశాంక్ గోయల్, తెలంగాణ భవన్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కళాకారులు, మీడియా ప్రతినిధులు మరియు భక్తులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత పన్నెండేళ్లుగా అందరి సహకారంతో దేశ రాజధానిలో బోనాల మహోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# రెడ్కో డీఈ నివాసంలో ఏసీబీ సోదాలు



హైదరాబాద్ తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఌఉఖీఇఆఊ) డీఈ ముత్యం వెంకటరమణ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మాదాపూర్లోని ఆయన ఇంటితో పాటు మొత్తం 10కి పైగా ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. డీఎస్పీ మాజి ఖాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సోదాలు ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించినవిగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మార్కాపురం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.. కారులో ఇరుక్కున్న వ్యక్తి



మార్కాపురం మండలం తిప్పాపాలెం ? చింతకుంట్ల గ్రామాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న బొలెరో కారు ప్రమాదానికి గురికావడంతో అందులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి కారులో ఇరుక్కుపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా శ్రమించి కారులో చిక్కుకున్న వ్యక్తిని సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు, గాయపడిన వారి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వచ్చేసిన డెంగీ టీకా

ముంబై, జూలై 22 ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారిన డెంగీ మహమ్మారి నివారణకు భారత్ లో సరికొత్త ఆయుధం అందుబాటు లోకి వచ్చింది. దేశంలోనే మొట్టమొదటి డెంగీ నివారణ వ్యాక్సిన్ 'క్యుడెంగా' విడుదలకు భారత ఔషధ నియంత్రణ సంస్థ అధికారికంగా అనుమతి మంజూరు చేసింది. ఈ వ్యాక్సిన్‌ను జపాన్‌కు చెందిన ప్రముఖ గ్లోబల్ బయోఫార్మాస్యూటికల్ కంపెనీ 'తకేడా' అభివృద్ధి చేసింది. డెంగీ నివారణ కోసం మన దేశంలో డీసీజీఐ ఆమోదం పొందిన తొలి టీకా ఇదే కావడం గమనార్హం.తకేడా బయో ఫార్మాస్యూటికల్స్ ఇండియా అందించిన వివరాల ప్రకారం, 4 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు ఉన్నవారందరూ ఈ 'క్యుడెంగా' వ్యాక్సిన్ తీసుకోవడానికి అర్హులు. ముఖ్యంగా, గతంలో డెంగీ బారిన పడిన వారైనా లేదా అసలు డెంగీ సోకని వారైనా సరే.. ఎవరైనా ఈ టీకాను నిర్భయంగా తీసుకోవచ్చు. సాధారణంగా కొన్ని రకాల వ్యాక్సిన్లు ఇచ్చే ముందు రక్తం లేదా ఇతర పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ, ఈ క్యుడెంగా టీకా తీసుకోవడానికి ఎటువంటి ముందస్తు పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదు.మూడు నెలల కాల వ్యవధిలో 0.5 మి.లీ. చొప్పున రెండు మోతాదుల్లో (2 డోసులు) ఈ వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉంటుందని వైద్య నిపుణులు వెల్లడించారు. డెంగీ వైరస్‌లో ఉన్న నాలుగు రకాల వేరియంట్లు (సెరోటైప్స్) పై ఈ వ్యాక్సిన్ అత్యంత సమర్థవంతంగా పనిచేసి, దీర్ఘకాలిక రక్షణ కల్పిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో దాదాపు మూడో వంతు భారత్‌లోనే ఉంటున్న నేపథ్యంలో, ఈ టీకా రాకతో డెంగీ కారణంగా ఆసుపత్రి పాలయ్యే వారి సంఖ్య భారీగా తగ్గుతుందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే 40కి పైగా దేశాల్లో ఆమోదం పొందిన ఈ క్యుడెంగా వ్యాక్సిన్, ఇప్పుడు భారత మార్కెట్లోకి రావడం ప్రజారోగ్య రక్షణలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# పంజాబ్ పై కమలం గురి

ఛండీఘడ్, జూలై 22, పంజాబ్‌లో గతంలో నిరాశాజనకంగా ఉన్న ఫలితాలను పక్కనబెట్టి, బీజేపీ ఇప్పుడు పూర్తి ఆత్మవిశ్వాసంతో అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లతో నాలుగో స్థానంలో నిలిచిన పార్టీ, వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నంబర్ వన్‌గా ఎదగాలని సన్నద్ధమవుతోంది. ఇది కేవలం ఆశావాదం కాదు, సంస్థాగతంగా, సామాజికంగా బలపడేందుకు చేస్తున్న క్రమబద్ధమైన ప్రయత్నం.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 4 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 18 శాతం ఓట్లు సాధించింది. ఈ తేడాను గమనించిన బీజేపీ నాయకత్వం, అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 25 శాతం ఓట్లు సాధించగలిగితే అధికారం సాధ్యమని అంచనా వేస్తోంది. వచ్చే ఎన్నికల్లో నాలుగు పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉండనుంది కాబట్టి, ఇది బీజేపీకి అనుకూలంగా మారే అవకాశం ఉంది.ఆరు నెలల్లో రెండుసార్లు పంజాబ్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యూహానికి కేంద్ర బిందువుగా మారారు. ఫిబ్రవరిలో డేరా సచ్చంఢ్ సందర్శన చేశారు. ఈ శ్రమాన్ని సందర్శించిన తొలి ప్రధాని మోదీనే. జూలైలో రవిదాస్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించడం. రెండు చర్యలు ఒకే లక్ష్యంతో ఉన్నాయి. రవిదాసీలు, దళితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ ప్రభావాన్ని పెంచడం. రవిదాస్ పేరుతో రైలు ప్రారంభం, రవిదాసీ సమాజానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం వ్యూహాత్మకమైనది.పంజాబ్‌లో మాజా, మాల్వా, దువా అనే మూడు ప్రధాన భౌగోళిక ప్రాంతాలున్నాయి. మాజా కాంగ్రెస్‌కు, మాల్వా ఆప్‌కు బలమైన ప్రాంతాలు. దువా ప్రాంతంలోని 24 నియోజకవర్గాల్లో దళితులు ముఖ్యంగా రామగడియాలు, రవిదాసీలు ఎక్కువగా ఉన్నారు. ఈ ప్రాంతంలోనే మోదీ పర్యటనలు కేంద్రీకృతమయ్యాయి. దళిత ఓటర్లను ఆకర్షించడం ద్వారా బీజేపీ తన ఓటు బేస్‌ను విస్తరించాలని చూస్తోంది.జూలై పర్యటనలో ప్రధాని తేజాసింగ్ సముంద్రి వంటి సిక్కు సంస్కర్త గురించి ప్రస్తావించడం కూడా ముఖ్యమైనది. సిక్కు సమాజంలోని ఒక వర్గం ఆయనను మరచిపోయినా, ఆయన నాయకత్వంలో జరిగిన ఉద్యమాలను గుర్తు చేయడం ద్వారా బీజేపీ సిక్కుల్లోనూ మంచి సంబంధాలు ఏర్పరచుకోవాలని ప్రయత్నిస్తోంది. దళితులు + సిక్కు సంస్కరణవాదులు అనే కలయిక ద్వారా విస్తృతమైన సామాజిక మద్దతు సాధించాలనేది ఉద్దేశం.బీజేపీ కార్యకర్తలు నియోజకవర్గాల వారీగా జనాభా, చారిత్రక నేపథ్యం, సామాజిక సంబంధాలు, బీజేపీకి ఉన్న అడ్డంకులను వివరంగా అధ్యయనం చేస్తున్నారు. జర్నలిస్టులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, మేధావులు, మాజీ రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్లు, సామాజిక నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటీవల లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన అశోక్ కుమార్ మిత్తల్, రాఘవ్ చెద్దా వంటి నాయకులు బీజేపీలో చేరడం ఈ ప్రక్రియకు మరింత బలం చేకూర్చింది. బెంగాల్‌లో అనుసరించిన సంస్థాగత వ్యూహాలను ఇక్కడ కూడా అమలు చేయాలని యోచిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందిపంజాబ్ సరిహద్దు రాష్ట్రం కావడం, మిగిలిన సరిహద్దు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండడం ఈ ప్రయత్నానికి అదనపు ప్రేరణ. అయితే ఆప్ మాల్వాలో, కాంగ్రెస్ మాజాలో బలంగా ఉన్నాయి. స్థానిక సమస్యలు, ప్రాంతీయ రాజకీయాలు బీజేపీ ముందు సవాళ్లుగా ఉన్నాయి. దళిత ఓటర్లను ఆకర్షించడం ద్వారా ఈ సవాళ్లను అధిగమించాలని బీజేపీ భావిస్తోంది. మొత్తంమీద బీజేపీ ఇప్పుడు చేస్తున్నది కేవలం ఎన్నికల ప్రచారం కాదు. ఇది దీర్ఘకాలిక సంస్థాగత విస్తరణ, సామాజిక సమీకరణ, మరియు వ్యూహాత్మక ఓటర్ టార్గెటింగ్ కలయిక.

# జర్నలిస్టుల సమస్యలపై 27న ఛలో పార్లమెంట్

## -జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా

## -పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్

హైదరాబాద్,జూలై 22: కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్బంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి



పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు,

జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం

పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం ఒకేసారి

## జులై 31లోపు ఈ-కేవైసీ పూర్తి చేయాలి

## జిల్లా మేనేజర్ సుగుణ భాయి

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డుదారులకు మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ సుగుణ భాయి వెల్లడించారు. జిల్లాలోని ఆరు ఎంఎల్ఎస్ కార్యాలయాల్లో ప్రత్యేక లిఈ-కేవైసీలి కేంద్రాలను ఏర్పాటు చేసి, అక్కడికి వచ్చిన లబ్ధిదారులకు ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



లబ్ధిదారులు సంబంధిత లిచౌకధరల దుకాణాలలి ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ వివరాలు సరిపోలేలా చూసుకోవాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా, వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బయటకు రాలేని లబ్ధిదారుల వద్దకే వెళ్లి లిఈ-కేవైసీలి ప్రక్రియ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం లి22,52,492లి మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉండగా, ఇప్పటివరకు లి16,54,448లి మంది లిఈ-కేవైసీలి పూర్తి చేసుకున్నారని తెలిపారు. ఇంకా లి5,98,044లి మంది లిఈ-కేవైసీలి చేయించుకోవాల్సి ఉందన్నారు. లిజులై 31, 2026లోపు మిగిలిన రేషన్ కార్డుదారులందరూ లిలిఈ-కేవైసీలి పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ కళాశాలలో పెరిగిన విద్యార్థుల చేరికలు

## కళాశాల ప్రిన్సిపాల్ గోపి




**సత్తుపల్లి ప్రతినిధి జులై 22 ప్రజాబలం:**స్థానిక జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్తుపల్లి నందు 2026-27 విద్యా సంత్సరానికి అడ్మిషన్స్ ప్రక్రియ గురించి కళాశాల ప్రిన్సిపల్ డాఎన్ గోపి ఆధ్వర్యంలో బుధవారం నాడు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో వివిధ గ్రూపుల్లో అడ్మిషన్స్ కొరకు చుట్టుపక్కల ప్రాంతాలను నాలుగు క్లస్టర్లుగా విభజించి అధ్యాపకులకు కేటాయించడం జరిగిందని అన్నారు. అలా కేటాయించబడినటువంటి గ్రామాలకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కళాశాల ప్రత్యేకతలను కళాశాలలో ఉన్న గ్రూపులను గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి కళాశాలలో చేరవలసిందిగా కోరడం జరిగింది. ఈ కృషి ఫలితంగా కళాశాలలో ప్రస్తుతం 430కు పైగా విద్యార్థులు చేరడం చాలా సంతోషకరమైనటువంటి విషయమని ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్స రంలో నూతనంగా ప్రవేశపెట్టిన బి ఎఫ్ ఎస్ ఐ కోర్సులో 60 సీట్లు గాను 60 నిండినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఎంపీసీ గ్రూపులో కూడా 60 సీట్లు నిండినట్లు కామర్స్ లో 120 సీట్లు నిండినట్లు బిఏ ఇంగ్లీష్ మీడియం లో 60 సీట్లు నిండినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొన్న అధ్యాపకులను ఆయన అభినదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులకు లిక్కర్ ఇవ్వొద్దు

## వైన్ షాప్స్ ఓనర్లకు ఖమ్మం ఎక్సైజ్ డీసీ సంచలన ఆదేశం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 22 ప్రజాబలం:**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి బెల్ట్ షాపుల అంశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు ఆయన సంచలన ఆదేశాలను జారీ చేశారు. బెల్ట్ షాపులకు వైన్ షాపుల నిర్వాహకులు లిక్కర్ ఇవ్వవద్దని ఎక్సైజ్ డీసీ ఖరాఖండిగా చెబుతున్నారు. తమ ఆదేశాలను పాటించకుంటే వైన్ షాపుల, బెల్ట్ షాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరిస్తున్నారు. చట్టపరమైన చర్యలు తప్పవని కూడా స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థతో సోమిరెడ్డి ఈమేరకు మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బెల్ట్ షాపుల అంశంలో ఎక్సైజ్ డీసీ ఓ ప్రాతిపకను అనుసరిస్తుండడం విశేషం. ఇరవై రోజుల క్రితం ఖమ్మం డివిజన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సోమిరెడ్డి గతంలో ఖమ్మం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా పనిచేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో జిల్లాలో బెల్ట్ షాపుల దందా, గంజాయి అక్రమ రవాణా వంటి అంశాల్లో ఆయన ఫుల్ క్లారిటీగా ఉన్నట్లు తాజా ఆదేశాలను బట్టి తెలుస్తోంది.

బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు, ఇప్పటికే వాటి నిర్వాహకులైన 364 మందిని బైండోవర్ చేసినట్లు ప్రకటించారు. ఓసారి బైండోవర్ చేశాక మళ్లీ బెల్ట్ షాపును నిర్వహిస్తూ తమకు దొరికితే రూ. 2.00 లక్షల మొత్తపు ఫైన్ విధిస్తామని, జైలుకు కూడా పంపించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వైన్ షాపుల పక్కనే బెల్ట్ షాపుల నిర్వహణ కరెక్ట్ కాదని ఆయన అన్నారు. ముఖ్యంగా నగరాల్లో, పట్టణాల్లో, మండలాల్లో వైన్ షాపుల పక్కనే బెల్ట్ షాపులు నిర్వహించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ తరహా బెల్ట్ షాపులు సామాన్యుడికి ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తూ పట్టుబడినవారిని బైండోవర్ చేయడంతోపాటు వారికి కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బెల్ట్ షాపులకు లిక్కర్ ఇవ్వొద్దని వైన్ షాపుల నిర్వాహకులకు చెబుతున్నామని, ఉల్లంఘించినవారిపైనా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు ఉంటే ప్రజలు తమకు సమాచారం అందించాలని కోరారు. కల్తీ మద్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా ఈ అంశంలో తనిఖీలు చేస్తున్నామన్నారు.

అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో గంజాయి నియంత్రణకు కృషి చేస్తామన్నారు. ఒడిషా నుంచి ఖమ్మం మీదుగా హైదరాబాద్, ముంబయి వంటి నగరాలకు అక్రమ రవాణా అవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. అందుకు అనుగుణంగానే తామూ కార్యాచరణను అమలు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి అక్రమ రవాణా, సరఫరా, బెల్ట్ షాపులకు సంబంధించి సమాజం కూడా స్పందించాలన్నారు.

# 18వ ఈషా గ్రామోత్సవం పోస్టర్ ఆవిష్కరణ...

## ఈనెల 25న రూరల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 25వ తేదీన ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 4వ ఈషా గ్రామోత్సవం రూరల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది,ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు,ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు, మహిళలు పాల్గొనే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు,పురుషుల కోసం వాలీబాల్, మహిళల కోసం త్రోబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు,గ్రామీణ యువత తమ ప్రతిభను చాటుకునేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ గ్రామోత్సవం మంచి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. క్రీడలపై ఆసక్తి ఉన్న గ్రామీణ ప్రాంతాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జహీరాబాద్ లో శబ్ద కాలుష్యంపై పోలీసుల కొరడ

## మోడీఫైడ్ సైలెన్సర్లు తొలగింపు..



**జహీరాబాద్, జులై 22 ప్రజాబలం ప్రతినిధి:** పట్టణంలో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా శబ్ద కాలుష్యం సృష్టిస్తూ, అతివేగంగా, అజాగ్రత్తగా ద్విచక్ర వాహనాలు నడిపే వారిపై జహీరాబాద్ టౌన్ పోలీసులు కొరడా గులిపించారు. బుధవారం పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. టౌన్ ఎస్ఐ లవకుమార్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ రాజేందర్ రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి మోడీఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్‌తో పాటు ఇతర బైక్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనదారుల చేతనే మోడీఫైడ్ సైలెన్సర్లను తొలగింపజేసి, మోటారు వాహన చట్టం ప్రకారం చలానాలు విధించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా శబ్ద కాలుష్యం సృష్టించే వాహనాలపై నిరంతరం చర్యలు కొనసాగుతాయని ఎస్ఐ లవకుమార్ హెచ్చరించారు.

# నిర్మల్ పట్టణంలో దొంగల హల్ చల్

నిర్మల్ కేంద్రంలోని వెంకటాపూర్ ఎస్సీ కాలనీలో నిన్న అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు తాళం వేసి ఉన్న మూడు ఇండ్ల తాళాలు పగులగొట్టి లోనికి చొరబడి దోపిడీకి తెగబడ్డారు ఐదు తులాల బంగారం 40 గ్రాముల వెండి, 40 వేల రూపాయల నగదును దోచుకుని వెళ్లారు . ఈ సందర్భంగా కాలనీకి చెందిన యువకుడు మాట్లాడుతూ నిన్న అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తలం వేసి ఉన్న మూడు ఇండ్ల తాళాలు పగలగొట్టి సూర్యకి పాల్పడ్డారని, పెద్ద ఎత్తున బంగారం వెండి నగలు 40 వేల రూపాయల నగదును దోచుకుని వెళ్లారని డి.ఎస్.పి సీఐ లు వచ్చే పరిశీలించారని, నిందితులను గుర్తించి పట్టుకొని న్యాయం చేయాలని కోరారు

# హైదరాబాద్ రామకృష్ణ మఠంలో జూలై 24, 25 తేదీలో మంత్ర దీక్షలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ జులై 22 ; ఈ నెల జూలై చివరి వారంలో బేలూరు రామకృష్ణ మఠం మరియు రామకృష్ణ మిషన్ అధ్యక్షులు పూజ్యశ్రీ గౌతమానంద జీ మహారాజ్ హైదరాబాద్ రామకృష్ణ మఠం సందర్శిస్తున్న సందర్భంగా మూర్తిత్రయం భక్తులకు జూలై 24 మరియు 25 తేదీలు శుక్ర-శని వారాలు ఉదయం "మంత్ర దీక్షలు" ఇవ్వనున్నారు. హన్మకొండ సేవా సమితి నుండి ఎనమండుగురు భక్తులు సదరు స్వామీజీ నుండి మంత్ర దీక్ష స్వీకరించనున్నారు. దీక్షార్థులు "మూర్తిత్రయ జీవిత చరిత్రలు, కథామృతం" తప్పనిసరిగా చదివి, నియమ-నిబంధనలు పాటించి 23వ తేదీ గురువారం సాయంత్రం లోగా హైదరాబాద్ రామకృష్ణ మఠం చేరుకోవాలని, హైదరాబాద్ రామకృష్ణ మఠంలోనే ఉచిత వసతి-అన్న ప్రసాద సౌకర్యాలు కల్పించ బడుతాయని, ఇతర భక్తులు స్వామీజీ దర్శనం చేసుకోవడానికి, వారి ఆశీస్సులు పొందడానికి 26 వ తేదీ ఉదయం 10 గంటలనుండి అవకాశం కల్పించ బడింది, వారికి అన్నప్రసాద సౌకర్యం ఉంటుందని, మంత్ర దీక్షార్థులు లేదా ఇతర భక్తులు వైరల్ ఫీవర్ లేదా ఇతరత్రా కారణాలతో బాధపడేవారు రాకూడదని, హనుమకొండ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

## ముంగనూరు ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ వినతి



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** రంగారెడ్డి జులై 22;రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి జిఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయమజల్ మున్సిపాలిటీ పరిధిలోని ముంగనూరు గ్రామంలో ప్రభుత్వ భూముల అక్రమ మార్పిడి, రికార్డులలో అక్రమ మార్పులు, నిషేధిత జాబితా నుంచి తొలగింపు, ప్రైవేటు వ్యక్తుల పేర్లపై నమోదులు జరిగినట్లు అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులు, ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్లు (EC), ధరణి/భూ భారతి వివరాలు మరియు పత్రికా కథనాల ఆధారంగా తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ ఆరోపించారు.

ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించి, ముంగనూరు గ్రామంలోని లిసర్వే నంబర్లు 44/2, 44/4, 44/5 మరియు వాటి సబ్‌డివిజన్లు (44/6, 44/8, 44/9, 44/10, 44/11)లిలో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూములపై జరిగిన పాస్‌బుక్ సవరణలు, రీ-నంబరింగ్, NALA మార్పిడులు, రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ చేపట్టాలని,

అక్రమంగా జరిగిన పట్టాలు, రిజిస్ట్రేషన్లు, చీూూూ అనుమతులను రద్దు చేయాలని,

సంబంధిత భూములను తిరిగి నిషేధిత (Prohibited) జాబితాలో చేర్చి ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలని,

బాధ్యులైన రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత అధికారులపై శాఖాపరమైన మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,

విచారణ పూర్తయ్యే వరకు ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు, అభివృద్ధి పనులు, మూడో వ్యక్తికి హక్కుల బదిలీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడకూడదని, ప్రజల ఆస్తులను కాపాడేందుకు పారదర్శక విచారణ జరిపి నిజాలను వెలికితీయాలని డా. బూర నర్సయ్య గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్ బోసుపల్లీ ప్రతాప్ , కొత్త రాంరెడ్డి గారు, బచ్చుగళ్ళ రమేష్ , కొండ్రు పురుషోత్తం, లక్ష్మీపతి గారు, అశోక్ గారు , గణేశ్ గౌడ్ , శ్రీదేవి జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# అవయవదానంతో ప్రాణదానం

## (సి.హెచ్.ప్రతాప్)

ఒక మనిషి జీవితం ముగిసినా, అతని అవయవాలు మరో పలువురికి కొత్త జీవితాన్ని అందించగలవు. ఈ మహత్తర భావనకు తెలంగాణలోని జీవందాన్ కార్యక్రమం సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మెదడు మరణం చెందిన నిర్మాణ కార్మికుడు గుంజి శ్రీను కుటుంబం తీసుకున్న అవయవదాన నిర్ణయం ఏడుగురికి కొత్త జీవితం ప్రసాదించింది. ఆయన రెండు మూత్రపిండాలు, కాలేయం, గుండె, ఊపిరితిత్తులు, రెండు కార్నియాలు దానం చేయడంతో ఏడుగురు రోగులు పునర్జన్మ పొందినట్లైంది. తీవ్ర విషాదంలోనూ మానవతను చాటిన ఆ కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలిచింది.

భారత్‌లో ప్రతి ఏడాది లక్షలాది మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తుంటారు. మూత్రపిండాలు, కాలేయం, గుండె, ఊపిరితిత్తుల వైఫల్యంతో బాధపడుతున్న వారిలో చాలామంది సరైన సమయంలో అవయవాలు లభించక ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ పరిస్థితిని మార్చగల శక్తి అవయవదానంలో ఉంది. ముఖ్యంగా మెదడు మరణం చెందిన వ్యక్తుల అవయవాలు అనేకమందికి ప్రాణదాతలుగా మారగలవు.

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జీవందాన్ కార్యక్రమం పారదర్శకతతో, శాస్త్రీయ విధానాలతో అవయవ సేకరణ, కేటాయింపు ప్రక్రియను సమర్థంగా నిర్వహిస్తోంది. గ్రీన్ కారిడార్ ఏర్పాట్లు, సమన్వయ వ్యవస్థ, వైద్య బృందాల కృషి వల్ల అనేక ప్రాణాలు కాపాడబడుతున్నాయి. అయినప్పటికీ అవయవదానం పట్ల సమాజంలో ఇంకా విస్తృత అవగాహన అవసరం. అపోహలు, మతపరమైన సందేహాలు, సమాచార లోపం కారణంగా అనేక కుటుంబాలు ఈ నిర్ణయానికి వెనుకంజ వేస్తున్నాయి.

అవయవదానం అనేది కేవలం వైద్య ప్రక్రియ కాదు; అది మానవత్వానికి అత్యున్నత రూపం. ఒక కుటుంబం కోల్పోయిన వ్యక్తి ద్వారా మరెన్నో కుటుంబాల్లో ఆశ వెలిగించవచ్చు. అందుకే పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా కలిసి జీవందాన్‌పై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రతి పౌరుడు అవయవదాన ప్రతిజ్ఞ చేయడానికి ముందుకు రావాలి. మరణం అనివార్యమైనా, అవయవదానం ద్వారా మనిషి జీవితం మరెందరిలోనూ కొనసాగుతుందనే సందేశాన్ని సమాజం మరింతగా స్వీకరించినప్పుడే జీవందాన్ ఉద్యమం నిజమైన విజయాన్ని సాధిస్తుంది.

# హైదరాబాద్‌పై కాంగ్రెస్ మార్క్ దోపిడీ: CURE చట్టం, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదలపై ఆర్థిక భారం

### మున్సిపల్ చట్ట సవరణతో పన్నుల మోత, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులతో పేదల సొమ్ము దోపిడీ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రబాద్ జులై 22:హైదరాబాద్ నగరంపై, పేద, మధ్యతరగతి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పన్నుల భారం, డిపాజిట్ల పేరుతో నిలువుదోపిడీకి తెరతీసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE) చట్టం, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరుపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. క్యూర్ పేరుతో ప్రజలకు పెయిన్ తీసుకొస్తున్నారంటూ ఆయన విమర్శించారు. 1955 నాటి మున్సిపల్ చట్టంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే CURE చట్టంలోని కీలక నిబంధనలు ప్రజలను పీల్చి పిప్పిచేసేలా ఉన్నాయని రాంచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సైంటిఫిక్ ట్యాక్సేషన్ విధానం లేకుండా, రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ఆధారంగా ప్రతి సంవత్సరం 5 శాతం వరకు పన్నులు పెంచేలా నిబంధనలు పెట్టడం ముమ్మాటికీ పన్నుల దోపిడీయేనని విమర్శించారు. నీరు, సివరేజ్ సేవలను విడదీసి వేర్వేరు పన్నులు విధించడం ద్వారా ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుందన్నారు. 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, కార్పొరేటర్లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధుల పాత్రపై ఎలాంటి స్పష్టత లేకుండా, జవాబుదారీతనం లోపించిన ఈ చట్టాన్ని తాము అసెంబ్లీలో తీవ్రంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. భాగస్వాములైన రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ప్రజల సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా ఈ చట్టం తీసుకురావాలనుకోవడం సరైనది కాదని హితవు పలికారు.అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల సంక్షేమం కోసం కాదని, అది మరొక ఆర్థిక దోపిడీ కార్యక్రమమని దుయ్యబట్టారు. 24 నియోజకవర్గాల్లో లక్షలాది మంది అర్హులు ఉంటే, కేవలం 7,680 ఫ్లాట్లకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి, ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.100 రుసుముతో పాటు రూ.10,000 ఈఎండీ (EMD) డిపాజిట్ వసూలు చేయడం అత్యంత అన్యాయమన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం పేదల నుంచి దాదాపు రూ.1,000 కోట్లు వసూలు చేయడానికి కుట్ర పన్నిందని, ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పేరుతో చేసిన డిపాజిట్ల దోపిడీని గుర్తు చేస్తోందని విమర్శించారు. గత వైఎస్సార్ పాలనలో నిర్మించిన సద్భావన, అభిమాన్ (జవహర్‌నగర్), పోచారం, చందానగర్, సహీరా (గాజులరామారం) టౌన్‌షిప్‌లతో పాటు కేసీఆర్ ప్రభుత్వంలో బోలక్‌పూర్, జవహర్‌నగర్‌లలో నిర్మించిన వందలాది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పటికీ ఖాళీగా పడి ఉన్నాయని గుర్తు చేశారు. రాజీవ్ స్వగృహ ఇళ్ల అవకతవకలపై సీబీసీఐడీ విచారణ జరుపుతామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా వెనక్కి తగ్గింది. ఇలా గతంలో కట్టిన ఇళ్లను మరమ్మతులు చేసి పేదలకు ఇవ్వకపోవడం కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు.

# తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ డాక్టర్ ప్రభా గౌడ్

### దమ్ముంటే పార్లమెంటులో చర్చకు రావాలి







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిది** హైద్రాబాద్ జులై 22 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీనిఅవమానించేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు హేయనీయమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ డాక్టర్ ప్రభా గౌడ్ తీవ్రంగా ఖండించారు.

ప్రధానమంత్రి నివాసం ముందు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహించిన రాజకీయ నాటకానికి నిరసనగా, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నాయకత్వంలో నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి గాంధీ భవన్ ముట్టడికి భారీ నిరసన ఖర్యాలీగా బయలుదేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేయడమేనని డాక్టర్ ప్రభా గౌడ్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా అడ్డుకోవడం వెనుక వారి రాజకీయ ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.దమ్ముంటే పార్లమెంటులో చర్చకు రావాలని ప్రభా గౌడ్ డిమాండ్ చేశారు.

దేశంలో గందరగోళం, అరాచకం సృష్టించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ వీధి రాజకీయాలను ప్రోత్సహిస్తూ, ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టించడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య అని ఆమె విమర్శించారు.

దేశ ప్రయోజనాల కంటే రాజకీయ స్వార్థానికే కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందనడానికి ఈ ఘటన మరో నిదర్శనమని డాక్టర్ ప్రభా గౌడ్ అన్నారు.

ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై కూడా ఉందని, పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడం సరికాదని ఆమె పేర్కొన్నారు.

చివరగా, బీజేపీ నాయకులు, కార్యకర్తలపై నమోదైన అక్రమ అరెస్టులను వెంటనే ఉపసంహరించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలకు స్వస్తి పలకాలని డాక్టర్ ప్రభా గౌడ్ డిమాండ్ చేశారు.

# ఆగస్టు 1 నుంచి పంట కుంటలు, ఇంకుడు గుంతలు, బోరు రీఛార్జ్ నిర్మాణ పనులు ప్రారంభించాలి

## తెలంగాణ జలసిరి, వీబీజీ రామ్ జీ అమలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష




**పెద్దపల్లి, జూలై-22, ప్రజాబలం ప్రతినిధి** :సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలను పరిరక్షించడం అత్యంత ప్రాధాన్యమని, తెలంగాణ జలసిరి కార్యక్రమం, వీబీజీ రామ్ జీ పథకం ద్వారా నీటి సంరక్షణ నిర్మాణాలను గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ జలసిరి కార్యక్రమం, వీబీజీ రామ్ జీ పథకం అమలు పై ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లో చేపట్టాల్సిన నీటి సంరక్షణ పనులు, స్థలాల గుర్తింపు, పరిపాలనా అనుమతులు, పనుల ప్రారంభంపై అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీజీ రామ్ జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు సంబంధించిన నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంట కుంటలు, ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించి, పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, ఆగస్టు 1వ తేదీ నుంచి నిర్మాణ పనులు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టే విధంగా నీటి సంరక్షణ చర్యలను మిషన్ మోడ్‌లో అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నీటి సంరక్షణ నిర్మాణాల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పనులు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీలు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్,డి.ఆర్.డి.ఓ. కాళిందిని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ పూర్తి చేయాలి : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై-22, ప్రజాబలం ప్రతినిధి. :** రామగుండం నియోజకవర్గంలో సర్ ప్రక్రియ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. వివిధ శాఖల అధికారులతో ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మేయర్ మహంకాళి స్వామి , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భశీగా ఆయన మాట్లాడుతూ సింగరేణి, ఎన్ టి పి సి లో కార్మికులు షిఫ్ట్ కు హాజరైన



సమయంలో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం కాబట్టి ఏ ఒక్క ఓటు కూడా అనవసరంగా పోకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత కూడా బూత్ లెవెల్ అధికారులపై ఉందని అన్నారు.అలాగే అంటువ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణి కాలనీలలో శానిటేషన్ పై దృష్టి సారించాలని అన్నారు. పిచ్చి చెట్లు, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని అన్నారు. పేద వాళ్ళు సింగరేణి స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే సింగరేణి అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయవద్దని అన్నారు. సింగరేణి సంస్థ ఓబి మట్టి కుప్పల్లో పెద్ద సశీఖ్యలో మొక్కలు నాటాలని అక్కడ వెదురు మొక్కలు ఏపుగా పెరగడానికి అవకాశం ఉందని అన్నారు. పందులు పెంచుకోవడానికి సింగరేణి స్థలాలు కేటాయించాలని అన్నారు. పుష్కరాల పనులపై కూడా దృష్టి సారించాలని అన్నారు. రామగుండం నగర మేయర్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతాల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. క్వార్టర్ల వెనుక వైపు చెత్త జమ కాకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ వర్షపు నీళ్లు ఒడిసి పట్టడానికి పెద్ద మొత్తంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు



**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై-22, ప్రజాబలం ప్రతినిధి :** టీటీసీలో ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ ఎంపిక కోసం సీనియర్ ఈపీ ఆపరేటర్లకు పరీక్ష, ఇంటర్వ్యూలు జరిగాయి. సింగరేణి సంస్థ రామగుండం ఏరియా పరిధిలోని టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ లో ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్‌ల ఎంపిక ప్రక్రియలో భాగంగా సీనియర్ ఈపీ ఆపరేటర్లకు లిఖిత పరీక్షతో పాటు ఇంటర్వ్యూలు బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 10 మంది అర్హులైన అభ్యర్థులు ఉండగా, వారిలో 9 మంది హాజరై పరీక్షలు, ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. అభ్యర్థుల సాంకేతిక పరిజ్ఞానం, అనుభవం, బోధనా నైపుణ్యం, కమ్యూనికేషన్ సామర్థ్యాలను పరిశీలిస్తూ ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సింగరేణిలో నైపుణ్యం కలిగిన శిక్షణా బోధకులను ఎంపిక చేయడం ద్వారా ఉద్యోగులకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించడమే లక్ష్యమని తెలిపారు. సంస్థలో భద్రత, పనితీరు సామర్థ్యం, ఉత్పాదకత పెంపునకు సమర్థవంతమైన శిక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం కె.చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రాజాజీ, ఏజీఎం (పర్సనల్) రాజేంద్ర ప్రసాద్, కార్పోరేట్, మదన్ మోహన్ డీజీఎం కార్పోరేట్, జి. డేవిడ్ డీజీఎం (ఈ అండ్ ఎం), సీనియర్ అసిస్టెంట్ మహేందర్, ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ జి.వి. రావు, పి.సత్తన్న తదితరులు పాల్గొని ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు.

# కృత్రిమ మేధస్సు వినియోగంతో ప్రభుత్వ పాలనకు కొత్త ఊపు

## ప్రజలకు మరింత వేగవంతమైన సేవలే లక్ష్యం: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, జూలై 22:** ప్రభుత్వ ఉద్యోగులు రోజువారీ విధుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ పాలన మరింత వేగవంతం, పారదర్శకంగా మారడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మాలతితో కలిసి అధికారులకు, కలెక్టరేట్ సిబ్బందికి నిర్వహించిన AI శిక్షణ కార్యక్రమంలో



ఆయన పాల్గొని మాట్లాడారు. టీ--ఫైబర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మొదటి పారిశ్రామిక విప్లవం స్టీమ్ ఇంజిన్, రెండోది విద్యుత్, మూడోది డిజిటలైజేషన్ కాగా, ప్రస్తుతం నాలుగో పారిశ్రామిక విప్లవంగా ూ× యుగం కొనసాగుతోందని తెలిపారు. చాట్‌జీపీటీ వంటి AI సాధనాలు అన్ని రంగాల్లో విస్తరిస్తున్నాయని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల నిర్వహణ, డ్రాఫ్టింగ్, నోటింగ్, ఫైల్ మూవ్‌మెంట్, నివేదికల తయారీ వంటి పనులను వేగవంతం చేయడంలో AI కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

డ్రాఫ్టింగ్‌లో వచ్చే వ్యాకరణ, స్పెల్లింగ్ దోషాలను సరిచేయడం, ప్రభుత్వ కార్యక్రమాలకు పోస్టర్లు, పాంప్లెట్లు, ఫ్లెక్సీలు రూపొందించడం వంటి పనుల్లో AI ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అయితే ూ× ఒక సహాయకారి మాత్రమేనని, ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు. ూ× అందించే సమాచారాన్ని తప్పనిసరిగా ధృవీకరించిన తర్వాతే వినియోగించాలని సూచించారు. మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం ఏ యంత్రం కాదని, ప్రభుత్వ వ్యవస్థలో తుది నిర్ణయం ఎప్పుడూ అధికారులదేనని అన్నారు.

శిక్షణలో భాగంగా ప్రభుత్వ పాలనలో AI వినియోగం, డేటా విశ్లేషణ, నివేదికల తయారీ, లేఖల ముసాయిదా, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, రోజువారీ కార్యాలయ నిర్వహణలో AI వినియోగంపై శిక్షకులు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. అధికారులు, సిబ్బంది తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 'సూపర్ టీచర్' బృందానికి, వాసుదేవ్, రాజుకు అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ వాస్తవ ఘటనలను గుర్తించాలి...

## పీసీఆర్, పీఓఏ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి -- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/పీసీఆర్,పీఓఏ చట్టాలను జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు,జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం,పీసీఆర్, పీఓఏ చట్టాల అమలుపై సమీక్షా సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో చోటుచేసుకునే ఎస్సీ,ఎస్టీలపై వివక్ష,అట్రాసిటీ ఘటనలను అత్యంత బాధ్యతాయుతంగా పరిగణించాలని అన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులోకి రాని వాస్తవ ఘటనలను రెవెన్యూ, పోలీసు అధికారులు గుర్తించి,వాస్తవమైన ప్రతి కేసును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. బాధితులకు చట్టప్రకారం అందాల్సిన రక్షణ, సహాయం, ఆర్థిక ఉపశమనం, న్యాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు,ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో సబ్ డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆర్డీవోలకు ఆదేశించారు,2022 నుండి ఇప్పటివరకు జిల్లాలో నమోదైన 144 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఆర్థిక ఉపశమనం కింద సుమారు రూ.2.58 కోట్ల నిధులు అవసరమవగా, ఇప్పటివరకు రూ.1.74 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అందులో 37 మంది బాధితులకు రూ.68,87,500/- విడుదల చేసినట్లు, మిగిలిన అర్హులైన బాధితులకు ఆర్థిక ఉపశమనం అందజేసే ప్రక్రియ కొనసాగుతున్నట్లు వివరించారు,సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై జిల్లా కలెక్టర్ డీఎస్పీలను కేసుల వారీగా వివరాలు అడిగి తెలుసుకుని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. దర్యాప్తును నిర్ణీత గడువులో పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని, గ్రామ, మండల స్థాయి కమిటీల ద్వారా అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలని అన్నారు,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, 2026 జూన్ నెలాఖరు వరకు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 31 కేసులు నమోదయ్యాయని తెలిపారు. అందులో 12 కేసులు దర్యాప్తు దశలో ఉండగా, 19 కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రతి కేసులో బాధితులకు పూర్తి రక్షణ కల్పిస్తూ, చట్టప్రకారం సత్వర న్యాయం అందేలా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి జగదీష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, ఏసీపీలు, డీఎస్పీలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మారు జాతి పుల్ల పేరుతో చింత చెట్ల దోపిడీ..?

## ఫారెస్ట్ కార్పొరేషన్ పై సమగ్ర విచారణ జరపాలి

## పర్యావరణ ప్రేమికుల డిమాండ్.






**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 22 ప్రజాబలం:** అశ్వరావుపేట అటవీ ప్రాంతంలో మారు జాతి పుల్ల పేరుతో విలువైన చింత చెట్లను అక్రమంగా నరికి తరలిస్తున్నా అక్రమార్కులు. పైన మాత్రం మారుజాతి ఫైర్ వుడ్ లోపల విలువైన కలపను తరలిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. ఫారెస్ట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

అశ్వరావుపేట పరిసర అటవీ ప్రాంతాల్లో ఫారెస్ట్ కార్పొరేషన్ ప్లాంటేషన్ పనుల్లో భాగంగా మారుజాతి చెట్లను తొలగించి ఆ కలపను ఫైర్ వుడ్ గా కాంట్రాక్టర్లకు మారు జాతి పుల్ల లోడింగ్ చేస్తున్నట్లు రికార్డుల్లో నమోదు చేస్తూ, వాస్తవానికి చింత చెట్లను నరికివేతకు అనుమతులు లేకున్నా భారీ చింత చెట్లను నరికి లారీల్లో అక్రమంగా తరలిస్తున్న ఘటన చోటు చేసుకుంది.

స్థానికుల కథనం ప్రకారం, ఒక పనికి అనుమతులు తీసుకుని, క్షేత్రస్థాయిలో మాత్రం విలువైన చింత చెట్లను నరికివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి , అక్కడి గిరిజనులకి నష్టం వాటిల్లడంతో పాటు అటవీ సంపద కూడా దెబ్బతింటుంది అని ఆరోపిస్తున్నారు.

రాత్రి వేళల్లో లేదా పర్యవేక్షణ తక్కువగా ఉన్న సమయంలో ఈ తంతు కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఫారెస్ట్ అధికారులు కార్పొరేషన్ కి సంబంధించినవి కదా అని అధికారులు తనిఖీలు కూడా నిర్వహించకుండా మౌనం పాటిస్తున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి.

మారు జాతి పుల్ల లోడింగ్‌కు ఇచ్చిన అనుమతులు, డిపో రికార్డులు, రవాణా పత్రాలు, తరలించిన కలప వివరాలను బహిర్గతం చేసి, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.


అయితే ఈ ఆరోపణలపై ఫారెస్ట్ కార్పొరేషన్ లేదా అటవీ శాఖ అధికారుల అధికారిక స్పందన ఇంకా వెలువడలేదు. వారి వివరణ రావాల్సి ఉంది.

# మర్పల్లి జై భవాని క్లాత్ స్టోర్ లో అదిరిపోయే ఆఫర్స్ అంటున్న ప్రొప్రైటర్ నీలి శ్రీకాంత్




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 22 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి టౌన్ లో న్యూ బస్టాండ్ ఎదురుగా జై భవాని క్లాత్ స్టోర్ లో నాణ్యమైన అందమైన ఆహ్లాదకరమైన రూపకల్పనతో టీచింగ్ నాన్ టీచింగ్ వస్త్రాలపై ఆషాడ మాసంలో అదిరిపోయే ఆఫర్స్ ఉన్నాయని ప్రముఖ వ్యాపారవేత యువ నాయకుడు ప్రొప్రైటర్ నీలి శ్రీకాంత్ తెలిపారు ప్రత్యేకమైన కంచు బెనారస్ ఫ్యాన్సీ కలకత్తా సూరత్ ధర్మవరం చైనా ఇలా ప్రత్యేకమైనటువంటి సారీస్ ఎంచుకోబడిన నాణ్యమైన ఆఫర్లతో ఇవ్వడం జరుగుతుంది అలాగే షర్ట్స్ జీన్స్ లెగ్గింగ్స్ అండ్ కాటన్ పాంట్స్ క్లాత్ వస్త్రాలు కోర్పెడ్స్ బెడ్ షీట్స్ ఇలా అనేకమైన వస్త్రాలు అద్భుతమైన నాణ్యమైన ధరలతో సదా మీ సేవలో జై భవాని క్లాత్ స్టోర్ మీ ముందు ఉంటుందని నీలి బ్రదర్స్ తెలిపారు

# గురు పౌర్ణమి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం



**జహీరాబాద్, జులై 22 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఈ నెల 29న నిర్వహించనున్న గురు పౌర్ణమి వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ ఆహ్వానించారు. బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి ఉత్సవాలకు సంబంధించిన వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

## 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసిన బి ఎల్ ఓ కిషోర్ కు ఘన సన్మానం.

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 22 ప్రజాబలం:** ఓటు హక్కు ప్రతి ఒక్కరు బాధ్యత అని, వైరా మున్సిపాలిటీ 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు అన్నారు.



బుధవారం వైరా మున్సిపాలి పరిధిలోని 20 వ వార్డ్ శాంతి నగర్, పోలింగ్ స్టేషన్ 176 పరిధి లో నిర్వహించిన ఎస్ ఐఆర్ కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు పాల్గొని ప్రతి ఒక్కరు ఓటు హక్కువినియోగించుకోవాలని, నమోదు చేసుకునే కార్యక్రమంలో ఓటర్ నమోదు చేసుకొని విజయవంతం చేసిన

20 వార్డు ప్రజలకు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఈ ముగింపు కార్యక్రమం సందర్భంగా బిఎల్ ఓ, టిఎంఎం కిషోర్ మాట్లాడుతూ మొత్తం 728 ఓట్లు సర్వే చేయగా అందులో మరణించిన వారు 13,డబల్ 4,షిఫ్ట్ అయినవి 37 మొత్తం 54 ఓట్లు తొలగించగా ప్రస్తుతం 674 మంది ఓటర్లు ను ఈఎఫ్ డిజిటల్ చేయాడం జరిగింది అని తెలిపారు.

కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తేదీ కంటే ముందుగానే కంప్లీట్ చేసిన బిఎల్ఓ కిషోర్ ని అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ రామకృష్ణ రెడ్డి , కరుణ ,విఏ బేగ్ ముస్తఫా, బిక్యా ,షకీల్,తేజావత్ కుసుమ,యడ్ల పృథ్వి, బోజరాజు, సోరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల గొంతును అణచివేయడం ఎవరి తరం కాదు యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పోరాడుతుంది.. సత్యం శ్రీరంగం

## ప్రధాన ప్రతిపక్ష, కాంగ్రెస్ నేతల అరెస్ట్ అప్రజాస్వామికం,దుర్మార్గం, ప్రజాస్వామ్య హక్కులపై దాడి..




**కూకట్పల్లి (ప్రజాబలం ) జులై 22:** శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ప్రదర్శించిన దౌర్జన్యాన్ని, అలాగే విద్యార్థులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రధాని నివాసం వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ తదితర ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ, అలాగే నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆదేశాలతో నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జీ ఘటనపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కోవిడ్ నిర్వహణలో లోపాలు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు వ్యతిరేక చట్టాలు, వరుస ప్రశ్నపత్రాల లీకేజీలు, ఎన్నికల వ్యవస్థపై తలెత్తిన సందేహాలు ప్రజలకు సంబంధించిన ప్రతి కీలక అంశంపై రాహుల్ గాంధీ నిరంతరం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు.ఇప్పుడు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన నీట్ లీకేజీపై కూడా ఆయన గళమెత్తడం ప్రజాస్వామ్యబద్ధమైన బాధ్యత. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్య. నీట్ లీకేజీపై పారదర్శక దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలి డిమాండ్ చేసారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి. పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీకేజీ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించి, వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేయాలి. దేశ యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. విద్యార్థుల గొంతును అణచివేయడం కాదు, వారి సమస్యలకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

# సత్తుపల్లిలో బీజేపీ ప్రత్యేక ఓటరు హెల్ప్ డెస్క్




**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి జూలై 22:** భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. పట్టణ అధ్యక్షుడు భానోత్ విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఓటరు నమోదు, పేర్ల సవరణ, చేర్పు–తొలగింపు ప్రక్రియలపై సమాచారం పొందారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, కొత్త ఓటర్లు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల నాగ సురేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జోనల్ గద్ద నరేష్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంద శివ యాదవ్, నాగమౌనిక, మైనారిటీ నాయకుడు ఎస్.కె. రహమతుల్లా, డాక్టర్ పెద్దిరాజు, వీరబాబు, మెరుగు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# సార్ ప్రక్రియ ను వేగవంతం చేయాలి.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ
## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి .
## సార్ పై అలసత్వం వద్దు .

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 22 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా** :రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని విజయవంతం పై ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడ్, ఆందోల్, పుల్కల్ , చౌటకూర్, రేగోడ్, రాయికోడ్ , వట్పల్లి, అల్లదుర్గ్, మండలాల (బి ఎల్ ఏ ) లు , మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్





) కార్యక్రమాన్నిక్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్స్ కు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరాదని ( బి ఎల్ ఏ )లకు మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో బూతు లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఎ ) ఎదుర్కున్న అనుభవాలను, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బూతుల వారిగా ఎన్ని ఓట్లు నమోదు అయ్యాయి, నమోదు కాని ఓటర్లు వివరాలు వెంటనే సేకరించి వారి ఎన్యూమరేషన్ ఫారాలను అందించి ఓటరు గా నమోదు కు అవసరమైన సహాయం అందించాలని( బి ఎల్ ఏ ) లకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. అందుకు అవసరమైన అవగాహనను ఓటర్లకు కల్పించేలా (బి ఎల్ ఎ ) లు కృషి చేయాలన్నారు. (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో అలసత్వం లేకుండా బూత్ ల వారీగా రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఓటర్ల తో సమన్వయ చేసుకొని గడువులోగా (సార్ )ప్రక్రియను పూర్తిచేసి ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ కోసం బూత్ లెవెల్ అధికారుల ( బి ఎల్ ఓ ) లకు అందించాలన్నారు. (బి ఎల్ ఏ ) లు బూతుల వారిగా సమన్వయం చేసుకొని కార్యకర్తలు, (బి ఎల్ ఎ ) లు, ప్రజా ప్రతినిధులు సహకరించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో( పీసీసీ) డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఆందోల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్, బాలాజీ నరసింహులు, దుర్గారెడ్డి, దశరథ్, రమేష్ జోషి , శివరాజ్, శేషారెడ్డి, దిగంబర్ రావు, రమేష్ లు, మాజీ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్స్ , ఇతర ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# మోదీ నిరంకుశత్వానికి రాహుల్ గాంధీ అరెస్టే నిదర్శనం
## తుంబూరు దయాకర్ రెడ్డి

### విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తుతో కేంద్రప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపాటు
### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
### ఏదులాపురంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 22 ప్రజాబలం:**పోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరఫున ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ



ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణపురం రాంలీలా ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఆందోళన చేసిన రాహుల్ గాంధీపై పోలీసులు బలప్రయోగానికి దిగడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రధాని నరేంద్ర మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. అరెస్టులకు, అక్రమ కేసులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడేది లేదని, విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా



**జహీరాబాద్, జూలై 22 ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చంద్రశేఖర్ నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రధాన రహదారిపై జాతీయ జెండాలు, ప్లకార్డులతో ర్యాలీ చేపట్టి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని, ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను అరెస్టులు, కేసులతో అణచివేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు నరేష్ గౌడ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు రాములు, భాస్కర్ రెడ్డి, పవన్, కోహీర్ మండల అధ్యక్షుడు మల్లన్న పాటిల్, ఆత్మ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ యూనిస్, నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు
## ఏన్కూర్ ఎస్సై సంధ్య.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 22 ప్రజాబలం:**రోడ్లపై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు.

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కేజ్ వీల్స్ అమర్చి రోడ్లపై తిరిగే ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఏన్కూర్ మండలం, టి.ఎల్.పేట గ్రామ ప్రధాన రహదారిపై ట్రాక్టర్‌కు ఫుల్ వీల్స్ అమర్చి నడపడం వల్ల రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించి, ఈ ఘటనకు సంబంధించి టి.ఎల్.పేట గ్రామానికి చెందిన కూచిపూడి నరసింహారావు పై ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించినందుకు సంబంధిత చట్టాల ప్రకారం ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు.

ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి గ్రామాల వరకు మెరుగైన రహదారులను నిర్మిస్తోందని, కాబట్టి వాటిని సురక్షితంగా ఉంచడం, రోడ్డు దెబ్బతినకుండా చూసుకోవడం అందరి బాధ్యతని అన్నారు.

వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ అమర్చడం సాధారణమే అయినప్పటికీ,పొలాల వద్ద పనులు ముగిసిన తర్వాత కేజ్ వీల్స్ తొలగించి సాధారణ టైర్లు వేసుకోవాలి. లేదా రోడ్లకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు.

ట్రాక్టర్ యజమానులు నిబంధనలు పాటించి,ట్రాక్టర్ డ్రైవర్లకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలుఉల్లంఘిస్తున్నట్లు గుర్తించినా డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు

# గవర్నర్‌ను కలిసిన నూతన ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, జూలై 22,2026: ఇటీవల హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ ఆర్. సుల్ఫూలే బుధవారం లోక్ భవన్‌లో గవర్నర్‌శివ్‌ప్రతాప్‌శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) భరత్ భూషణ్ సింగ్ లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. బొల్లారం శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం బోర్డు సభ్యుడు కల్నల్ (డా.) షాజీ పనిక్కర్ నేతృత్వంలోని దేవస్థానం ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది.

# మద్యం మత్తులో 100కు కాల్స్, కేసు నమోదు చేసిన పోలీసులు



**జహీరాబాద్, జూలై 22 ప్రజాబలం ప్రతినిధి:** అత్యవసర సేవల 100 నంబర్‌కు మద్యం మత్తులో పదేపదే అనవసరంగా ఫోన్ కాల్స్ చేసి పోలీసు సేవలకు అంతరాయం కలిగించిన వ్యక్తిపై హద్నూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డి గ్రామానికి చెందిన బోజ్‌గొండ మారుతి పలుమార్లు 100కు తప్పుడు కాల్స్ చేసినట్లు గుర్తించి విచారణ అనంతరం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అత్యవసర సేవల నంబర్లను ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసమే వినియోగించాలని, తప్పుడు లేదా అనవసర కాల్స్ చేయడం చట్టరీత్యా శిక్షార్హమని ఎస్‌ఐ దోమ సుజిత్ హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సేవలను బాధ్యతాయుతంగా వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా అక్రమ అరెస్టులను నిరసిస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి , గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అనంతరం, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం పట్ల కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేశారు.

# గుంతలమైన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి.

## -కౌన్సిలర్ పెద్దబాయి మైపాల్



**జహీరాబాద్, జూలై 22 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో వర్షం పడితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 37వ వార్డు కౌన్సిలర్ పెద్దబయి మైపాల్ ఆరోపించారు. డ్రైనేజీ, వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో ప్రధాన రహదారులలోని గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. జహీరాబాద్--తాండూర్ ప్రధాన రహదారిలో బాగా రెడ్డి ఫ్లైఓవర్ నుంచి రాంనగర్, మల్చల్మ గ్రామం వరకు రహదారి పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టడం లేదని విమర్శించారు. గుంతల్లో మట్టి నింపడం వల్ల వర్షానికి అది బురదగా మారి వాహనాలు జారిపడుతున్నాయని పేర్కొన్నారు. రహదారికి ఇరువైపులా కాల్వలు నిర్మించకపోవడంతో దుకాణదారులు రహదారిని ఆక్రమించడం వల్ల రోడ్డు వినియోగం కష్టంగా మారిందన్నారు. వెంటనే కాల్వల నిర్మాణం చేపట్టి ఆక్రమణలు తొలగించి పూర్తి స్థాయిలో రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# పట్లూర్ ఏ వన్ బిర్యానీ హోటల్లో హైదరాబాద్ కన్నా అద్భుతమైన రుచి

## స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 22( ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంపట్లూర్ ఏ వన్ హోటల్ ఎర్రగట్టు ఫిరోజ్ బ్రదర్స్ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తే నిరుద్యోగ సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని మర్పల్లి మండల మైనారిటీ అధ్యక్షులు షఫీ అన్నారు పట్లూర్ గ్రామం లో ఎా1 బిర్యానీ హోటల్ ప్రారంభించడం జరిగింది అన్నారు. అదేవిధంగా యువత స్వయం ఉపాధి ప్రారంభించేందుకు ప్రభుత్వాలు మరింత ప్రోత్సాహం అందించాలని ఆయన కోరారు.

తక్కువ ధరలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. పరిసర గ్రామాల ప్రజలు తమ హోటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమలోని నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని హోటల్ యజమాని ఫెరోజ్ సూచించారు. యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు రుణాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు అందిస్తే మరింత మంది యువకులు వ్యాపార రంగంలోకి వచ్చి ఉపాధి పొందడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించగలరని అన్నారు, ఏ వన్ హోటల్ బ్రదర్స్ నీ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్, మాజీ ఎంపిటిసి రవి, మాజీ ఉపసర్పంచ్ మూఈ జ్, విలేజ్ ప్రెసిడెంట్ జి అశోక్, మండల సోషల్ మీడియా వికాస్, బాలేష్, జాన్ ప్రశంసించినట్టు తెలిపారు

# కరీంనగర్ జిల్లాలో అర్ధరాత్రి దోపిడి

కరీంనగర్ భగత్నగర్లో భగత్సింగ్ విగ్రహం సమీపంలో స్థానికంగా నివాసం ఉంటున్న అజ్మత్ అలీ అనే వృద్ధుడి ఇంట్లోకి అర్ధరాత్రి 12 గంటల తర్వాత సుమారు ఎనిమిది మంది గుర్తు తెలియని దుండగులు చొరబడ్డారు. దోపిడీకి పాల్పడ్డారు. అజ్మత్ అలీ ఇంటి బయట లైట్ ఆఫ్ చేసి లోపలికి వెళ్లి పడుకోవడానికి సిద్ధమవుతుండగా.. బయటే మాటు వేసి ఒక్కసారిగా ఆయనపై దాడి చేసి ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించారు. అందరినీ బెదిరిస్తూ అజ్మత్ అలీతో పాటు కుటుంబ సభ్యులను కట్టేసి తీవ్రంగా కొట్టారు. ఆ తర్వాత ఇంట్లో ఉన్న నగదు, బంగారాన్ని దోచుకుని పరార్ అయ్యారు. ఈ ఘటనలో రూ.15 లక్షల నగదు, 60 తులాల బంగారాన్ని దుండగులు అపహరించినట్లు ఇంటి యజమాని అజ్మత్ అలీ తెలిపాడు. పోలీసులు సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకుని.. సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన ర్యాలీ




**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి జూలై 22:** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సత్తుపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. జేవీఆర్ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీలో ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. విద్యార్థులు తమ హక్కుల కోసం, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రశ్నించే వారిని అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, విద్యార్థులు, యువత ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ మాట్లాడుతూ, సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమం, యువత పోరాటాలు దేశంలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే ఉద్యమాలని అన్నారు. ప్రజల సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై తీసుకున్న చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు:

# డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 22(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లిమండలంలోని సిరిపురంలిమరియు వీర్లపల్లి గ్రామాలలో పర్యటించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్అక్కడ జరుగుతున్న SIR ప్రక్రియను తెలుసుకొని, తదనంతరం ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడం జరిగింది.కాంగ్రెస్కు ఓటేస్తే రైతుబంధు ఎక్కువవుతుందని రైతులు ఆశించారు. కానీ ఉన్న రైతుబంధుకు ఎగనామం పెడతారని రైతులు గ్రహించలేకపోయారు.



ఈసారి ఏ ఎన్నిక వచ్చిన ఒకవేళ లికాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే రైతుబంధును శాశ్వతంగా బంద్ చేస్తారని రైతులకు అర్థమైందికౌలు రైతులకు ఆశపెట్టి, వారిని రేవంత్ రెడ్డి ఆగం చేశాడు.

ఏఒక్క అర్హుడైన మనిషి ఓటు పోకూడదు.

మన ఓటు ఆన్లైన్ అయిందో కాలేదో మన సెల్ ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు

దొంగ ఓట్లను నివారించే బాధ్యత మన నాయకులు తీసుకోవాలి. గతంలో జూబ్లీహిల్స్ లో కూడా దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచింది.

త్వరలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుంది.

ప్రతిపక్షంలో ఉన్నాము. లిఏ మండలంలో, ఏ గ్రామంలో, ఏ నాయకుడు క్రియాశీలకంగా పనిచేస్తున్నాడో పార్టీ గమనిస్తూ ఉంది.కష్ట కాలంలో పార్టీకి అండగా ఉన్నవారికి అన్ని విధాలుగా, ఇప్పుడే కాక భవిష్యత్తులో కూడా అండగా ఉంటాము

కాంగ్రెస్ పార్టీ పెట్టే కేసులకు భయపడాల్సిన పనిలేదు.

రెండు సంవత్సరాల తర్వాత వచ్చేది 100% మన ప్రభుత్వమే అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్ మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ యాదయ్య యూత్ అధ్యక్షులు మధుకర్ మండల పార్టీ సీనియర్ నాయకులు నాయబ్ గౌడ్ సిరిపురం సర్పంచ్ సంగీత కృష్ణారెడ్డి నాయకులు మంగలి రమేష్ బట్టు రమేష్ చంటి ఆనంతి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ కోతలకు నిరసనగా రైతుల రాస్తారోకో

నల్గొండ తిప్పర్తి మండలం ఇండ్లూర్ గ్రామంలో కరెంట్ కోతలకు నిరసనగా రైతులు ఆందోళనకు దిగారు. కరెంటు పోతుందని ఫోన్ చేస్తే వెళ్లి మంత్రి కోమటిరెడ్డిని అడగండని అంటున్నారని ఆరోపించారు. సబ్ స్టేషన్ ఎదుట రైతుల రాస్తారోకో నిర్వహించారు. సబ్ స్టేషన్ ఎదుట తిప్పర్తి – నకిరేకల్ రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి రాస్తారోకో చేసారు. కరెంట్ కోతలతో వరి నార్లు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ అధికారులు అందుబాటులో ఉండరని, ఫోన్లు ఎత్తరని ఆరోపించారు. తమ గోడు మంత్రి కోమటిరెడ్డి పట్టించుకోవాలని డిమాండ్ చేసారు

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

లక్నో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోండా రైల్వే స్టేషన్ సమీపంలో ఒక గూడ్స్ రైలు ప్రమాదానికి గురైంది. ప్రమాద వివరాలు: గూడ్స్ రైలుకు చెందిన ఒక వ్యాగన్ పట్టాలు తప్పి పక్కకు ఒరిగిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే రైల్వే పోలీసులు మరియు ఉన్నతాధికారులు అప్రమత్తమై ఘటనా స్థలానికి చేరుకున్నారు. పునరుద్ధరణ చర్యలు: రైల్వే సిబ్బంది రంగంలోకి దిగి యుద్ధప్రాతిపదికన ట్రాక్ పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ప్రయాణీకుల రాకపోకలు: ప్రయాణీకులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ఇతర ప్లాట్ఫారమ్ల ద్వారా రైళ్ల రాకపోకలను అధికారులు సజావుగా కొనసాగిస్తున్నారు..

# గోరింట పండింది...

# అరచేతిలో అందం...

## అతివల మనసు దోచుకుంటున్న గోరింటాకు...

చంద్రుగొండ జులై 22 ప్రజాబలం ప్రతినిధి :-గోరింటా పండింది..కొమ్మా లేకుండా అనే గతంలో ఓ సినిమాలో పాట వింటాం... ఏడాదిలో వచ్చే 12 మాసాల్లో కొన్ని మాసాలకు కొన్ని ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆషాడం, శ్రావణం,కార్తీకమాసలను హిందువులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఆషాడంలో కొత్తగా పెళ్లైన అమ్మాయి అమ్మ గారి ఇంటికి రావడం, భర్తకు దూరంగా ఉండడం కొంచెం కష్టం అయినా.. ఆ ఎడబాటు మధురంగానే ఉంటుంది. ఒకరినొకరు అర్థం చేసుకునే అవకాశం మరింత పెరుగుతుంది. ఇక ఈ మాసంలో ప్రత్యేకించి కొత్తపెళ్లి కచ్చితంగా గోరింటాకు పెట్టుకోవాలని పెద్దవాళ్ళు చెబుతుంటారు. బాగా పండితే భర్త మీద ప్రేమ ఎక్కువగా ఉందని, పెళ్లి కావలసిన





యువతులు పెట్టుకుంటే మంచి భర్త లభిస్తాడని అంటారు. సాంప్రదాయశీ గా మహిళలు సౌందర్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. సౌందర్యం తో పాటు చేతులు, కాల కూడా గోరింటాకుతో సింగారించుకుంటారు. యార నుండి వస్తున్న సంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తున్నామని మహిళలు గర్వంగా చెప్పుకుంటారు. ఈ ఆధునిక కాలంలో కూడా ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటూ ఆచారాన్ని పాటిస్తూ, ఆషాడం మాసం వచ్చిందంటే చాలు ఏ ఇంట్లో చూసినా గోరింటాకు సందడే మొదలవుతుంది. చిన్న, పెద్ద అని తేడా లేకుండా ఆడవాళ్లు తమ చేతులను అందంగా గోరింటాకుతో అలంకరించుకుంటారు.

ఇక పురాణాల ప్రకారం గోరింటాకు ఎంత ప్రాధాన్యత సీతమ్మ వల్లే వచ్చిందని పురాణాలు చెబుతుంటాయి. సీతాదేవి అరణ్యవాసం చేసిన తర్వాత రావణాసురుడు అపహరించి అశోక వనంలో బంధించిన సంగతి మనకు తెలిసింది ఆ అశోక్ వనంలో ఒంటరిగా కూర్చున్న సీతాదేవి తన కష్టాలను చెప్పుకుందని పురాణాలు చెబుతున్నాయి. అయితే రావణాసురుని సంహరించిన తర్వాత శ్రీరాముడు తో పాటు సీతాదేవి తిరిగి వెళు తున్న సమయంలో తన కష్టాలన్నీటిని గోరింటాకు విన్నది కనుక గోరింటాకు చెట్టుకు ఏదైనా వరం ఇవ్వాలని భావించింది. ఈ క్రమంలోనే గోరింటాకు చెట్టు ఏదైనా వరం కోరుకొమ్మని సీతాదేవి అడగ గోరింటాకు చెట్టు తనకు ఎలాంటి వారం వద్దని ప్రస్తుతం నీ మొహంలో ఎలా సంతోషం ఉందో లోకంలోని మహిళలందరూ కూడా అలాగే ఉండాలని కోరుకోవడం తో అ చెట్టు నిజాయితీకి సంతోషించిన సీతాదేవి గోరింటాకు వరం ఇచ్చింది మహిళ అయితే గోరింటాకు చెట్టును పూజించి గోరింటాకును పెట్టుకుంటారో అలాంటి వారికి సకల సంపదలు కలుగుతాయని వారికి ఎలాంటి కష్టాలు ఉండవని వరమిచ్చింది. ఇక శు క్రవారం పూట మహాలక్ష్మికి ఎంతో ఇష్టం కనుక ఆ రోజు కనుక గోరింటాకు పెట్టుకుంటే లక్ష్మీదేవి అనుగ్రహం కూడా కలుగుతుందని మన పూర్వీకులు చెబుతుంటారు.

మన సాంప్రదాయాల్లో,ఆచార్య వ్యవహారాలలో ప్రతి ఒక్కదానికి అర్థం, పరమార్థం ఉంటుంది. ఇందులో ఒకటి గోరింటాకు పండగ.తెలుగులోగిలల్లో ఏ పండుగ అయినా పబ్బమైనా మన అమ్మాయిలు చేతులకు కాళ్లకు గోరింటాకుతో అందంగా చేసుకుంటారు. ఇక ఆషాడ మాసంలో గోరింటాకు నూరి చేతులకు పెట్టుకుంటే శరీరానికి ఎంతో మంచిదని మన పూర్వీకులు చెబుతూ ఉంటారు. గీష్మ రుతువుతో ముగిసిన వర్ష రుతుతో ప్రారంభం అవుతుంది. మన శరీరంలో వేడి ఎక్కువగా ఉండి బయటి వాతావరణం చల్లగా ఉంటుంది. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గి జ్వరాలు అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయి. గోరింటాకు లో ఉన్న ప్రత్యేక గుణం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. అందుకోసమే గోరింటాకు అరచేతికి పాదాలకు మహిళలు ఎక్కువగా పెట్టుకుంటారు. అందుకే మన పూర్వీకులు అందాన్ని ఇచ్చే గోరింటాకులో మానవుల మానవుల జీవితానికి ఉపయోగపడే ఆయుర్వేదాన్ని కూడా కనుగొన్నారు..

## జహీరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర డీజీపీని కలిసిన ఎమ్మెల్యే



జహీరాబాద్, జూలై 22 ప్రజా బలం ప్రతినిధి: జహీరాబాద్ పట్టణంలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు టౌన్ పోలీస్‌స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌తో కలిసి డీజీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు.జహీరాబాద్ పట్టణ జనాభా లక్ష దాటిందని, మున్సిపాలిటీలో గ్రామాల విలీనంతో పట్టణ పరిధి విస్తరించిందని ఎమ్మెల్యే వివరించారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు అధికంగా ఉండటంతో పాటు ప్రజా రవాణా, ఇతర వాహనాల రాకపోకలు పెరగడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించేందుకు జహీరాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసి, ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## నైపుణ్య శిక్షణతోనే గిరిజన యువతకు ఉజ్వల భవిష్యత్తు....

## అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ



చంద్రుగొండ /అశ్వారావుపేట జులై 22 ప్రజబలం:- అశ్వరావుపేట లో ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో గిరిజన యువతకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను ప్రారంభించిన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

భద్రాచలం ఐటీడీఏ (సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలోని గిరిజన యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పురోగతిని





క్షుణ్ణంగా పరిశీలిస్తూ, శిక్షణ కోర్సుల వివరాలను విద్యార్థులకు వివరించారు,

గిరిజన యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గిరిజన యువతను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. యువత సమయాన్ని వృథా చేయకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ

“కాలం అందరికీ ఒకే సమయాన్ని ఇస్తుంది, కానీ దాన్ని ఎలా వాడుకుంటారనేదే నీ గమ్యాన్ని నిర్ణయిస్తుంది.”అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో వస్తున్న అవకాశాలను అందుకోవడానికి సరైన శిక్షణ ఎంతో అవసరమని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లకు భయపడకూడదని చెప్పారు

“కష్టాలు మనల్ని నాశనం చేయడానికి రావు, మనలో ఉన్న అద్భుతమైన శక్తిని బయటకు తీయడానికి వస్తాయి.”

అని యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.ఈ శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం మరియు స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందిస్తున్నారని వివరించారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికేట్‌తో పాటు ప్రముఖ కంపెనీలలో 100% ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్ (9వ తరగతి అర్హత), బ్యూటీ థెరపిస్ట్, కన్సైన్‌మెంట్ బుకింగ్ అసిస్టెంట్, బ్రైడల్ ఫ్యాషన్ మరియు మేకప్ ఆర్టిస్ట్ (10వ తరగతి అర్హత) వంటి కోర్సులతో పాటు ఐటీ స్కిల్స్, ఏఐ ప్రమోటింగ్, ఫోటోషాప్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, ఎంఎస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఇక్కడి గిరిజన యువతను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన ప్రధాన బాధ్యత అని, అర్హులైన ప్రతి ఒక్క గిరిజన యువతీ, యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే ఆసక్తిగల నిరుద్యోగులు అశ్వారావుపేటలోని ‘గిరిజన భవన్’ ( ఎంపీడీవో ఆఫీస్ పక్కన) నందు వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పిఓ రాహుల్,ఐఏఎస్ ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం ,ఐటీడీఏ అధికారి డేవిడ్ రాజు , మున్సిపాలిటీ కమిషనర్ దిలీప్ రెడ్డి,ఎంపీడీఓ కిషోర్ , తాహసిల్దార్ జూపల్లి ప్రమోద్ ,ఐటీడీఏ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు గిరిజన యువతీ యువకులు పాల్గొన్నారు...

## కుడు గుంట వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్

## భారతమ్మ, ఎంపీడీవో, ఏపీవో



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై22(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం కుడిగుంట గ్రామంలోవన మహోత్సవంలో భాగంగా కుడుగుంట గ్రామంలో మొక్కలను నాటడం ప్రారంభించిన వీణా శాంతమ్మ , సర్పంచ్ భారతమ్మ , ఏపీవో అంజిరెడ్డి,ఉప సర్పంచ్ శేఖర్, మరియు పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఖా భలవత్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, యువ నాయకుడు ప్రవీణ్, నాగేష్ , పెంటయ్య మరియు గ్రామస్తులు. ఉపాధి హామీ కూలీలు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు



## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

## ముగ్గురు హైదరాబాద్ వాసులు మృతి

హైదరాబాద్ అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి చెందారు. షేక్ అబ్దుల్ నవీద్, నజేయా సల్మా దంపతులు, వారి ముగ్గురు పిల్లలు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో నజేయా సల్మా (45), కుమార్తె నిహాయిాన్ షేక్ (19), కుమారుడు ఉమర్ షేక్ (14) అక్కడికక్కడే మృతి చెందారు. షేక్ అబ్దుల్, ఐదేళ్ల కుమార్తె ఖదీజా తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నగరంలోని సైదాబాద్ లోని వాణి నగర్ కు చెందిన షేక్ అబ్దుల్ నవీద్ అమెరికాలో ప్రముఖ ఫార్మా కంపెనీ మెర్క్ లో డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com